# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం 03 - 10 - 2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి : 3 | సంచిక : 215 | పేజీలు : 4 | వెల: రూ.1/-


**కొండా సురేఖ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన నాగార్జున**

హైదరాబాద్,అక్టోబర్ 02: మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలను నటుడు నాగార్జున ఖండించారు. తన కుటుంబం పట్ల కొండా సురేఖ ఆరోపణలు అసంబద్ధం, అబద్ధమని మండిపడ్డారూాగ చైతన్య, సమంత కాకుండా చాలా మంది హీరోయిన్లు తొందరగా పెళ్లి చేసుకోవడానికి కెటిఆర్ కారణమని దుయ్యబట్టారు.

**బ్యూటీ ఫికేషన్ కాదిది. లూటిఫికేషన్ ఇది రేవంత్‌కు కెటిఆర్ చురకలు**

హైదరాబాద్,అక్టోబర్ 02: ఇది మూసీ బ్యూటిఫికేషన్ కాదని, లూటిఫికేషన్ అని రేవంత్ రెడ్డికి చురక అంటించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ . మూసీ ప్రాజెక్టుపై కనీసం ప్రాజెక్టు రిపోర్టు కూడా లేదన్నారు. సుందరీకరణ కోసం డబ్బు ఎక్కడి నుంచి తెస్తారో చెప్పాలన్నారు.



## ఇరాన్ మూల్యం చెల్లించక తప్పదు..

### క్షిపణుల దాడిపై ఇజ్రాయెల్ స్ట్రాంగ్ వార్నింగ్

డిల్లీ: ఇరాన్ దాడులపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్రంగా స్పందించారు. ఇరాన్ భారీ తప్పిదానికి పాల్పడిందని ఆయన అన్నారు. దీనికి ఇరాన్ తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. ఇరాన్‌లోని నిరంకుశ పాలనను అంతం చేసి ప్రజలకు స్వేచ్ఛ కల్పిస్తామని ప్రకటించారు. ఇరాన్ క్షిపణుల దాడి తర్వాత జెరూసలెంలో అధికారులతో భద్రతా కేబినెట్ సమావేశంలో ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెతన్యాహు మాట్లాడుతూ.. ఇరాన్ చర్యలు మొత్తం మధ్య ఆసియానే ప్రమాదంలోకి నెట్టేసిందని అన్నారు. మధ్య ఆసియా మొత్తాన్ని యుద్ధంలోకి తీసుకొచ్చిందని పేర్కొన్నారు. దీనికి ఇరాన్‌కు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.





## జాతిపితకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి

డిల్లీ: జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆయనకు నివాళులర్పించారు. డిల్లీలోని గాంధీ స్మారకం రాజ్‌ఘాట్ వద్దకు బుధవారం ఉదయం వెళ్లి మహాత్ముడికి అంజలి ఘటించారు.అంతకు ముందు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రధాని ఆయనకు నివాళులర్పించారు. "సత్యం, సామరస్యం, సమానత్వం అనే సిద్ధాంతాలతోనే బాపూజీ జీవితం గడిచింది. ఆయన ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయి" అని గాంధీజీని గుర్తు చేసుకున్నారు. ఆయనతో పాటు పలువురు ప్రముఖులు రాజ్‌ఘాట్ వద్ద జాతిపితకు నివాళులర్పించారు.ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ (ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ తదితరులు మహాత్ముడి సేవలను స్మరించుకున్నారు. లాల్ బహదూర్ శాస్త్రి కి కూడా:ఈ సందర్భంగా ప్రధాని మోడీ ఎక్స్ లో పోస్ట్ చేశారు. 'గౌరవనీయులైన బాపు జీవితం మరియు సత్యం, సామరస్యం మరియు సమానత్వంపై ఆధారపడిన ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని' పోస్ట్‌లో మోదీ పేర్కొన్నారు. జాతిపితగా కీర్తించబడిన మహాత్మా గాంధీ సత్యం, అహింస సూత్రాలను దృఢంగా అనుసరించారని తెలిపారు. ఈ సూత్రాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని తరాల రాజకీయ నాయకులు, కార్యకర్తలను ప్రేరేపించాయని పేర్కొన్నారు. భారతదేశ రెండవ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయనకు కూడా ప్రధాని మోదీ నివాళులర్పించారు. "తన జీవితాన్ని దేశ సైనికులు, రైతులు మరియు కీర్తి కోసం అంకితం చేశారు" అని పిఎం మోడీ శాస్త్రి గురించి చెప్పారు. "జై జవాన్, జై కిసాన్" అని లాల్ బహదూర్ శాస్త్రి నినదించా రని పేర్కొన్నారు. అతని సరళత, నిజా యితీ అతనికి విస్తృత గౌరవాన్ని సంపాదించిపెట్టాయని మోడీ పేర్కొన్నారు.



## డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన

### 238 ప్రాంతాల్లో నేటి నుంచి పైలట్ సర్వే నేడు ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, : కుటుంబ డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన పక్రియను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నది. ఈ మేరకు డిజిటల్ హెల్త్ కార్డును అమల్లోకి తీసుకుని రాబోతున్నది. ఎలాంటి భేదాలు లేకుండా ప్రజలందరికీ హెల్త కార్డుల వివరాలు పొందు పర్చనుంది. ఈ మేరకు గురువారం పైలెట్ ప్రాజెక్ట్‌ను సిఎం రేవంత్ ప్రారంభిస్తారు. మరోవైపే ఈ అంశంపై చర్చించిన రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, ప్రత్యేక నంబరుతో స్మార్ట్ కార్డులివ్వనున్నట్లు తెలిపారు.



## సుప్రీం కోర్టు లక్ష్యంగా ట్వీట్ వార్

విజయవాడ, : ఐదు సంవత్సరాల విరామం తర్వాత తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ, జనసేనతో జతకట్టింది. కూటమిగా ఏర్పడి వైసీపీని ఓడించింది. కేవలం 11 సీట్లకు మాత్రమే పరిమితం చేసింది. ప్రజలు ఇచ్చిన బంపర్ మెజారిటీ ద్వారా చంద్రబాబు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అందులో బీజేపీ నాయకులకు, జనసేన నాయకులకు ప్రాధాన్యం కల్పించారు. ఆంధ్రప్రదేశ్లో బిజెపికి అధ్యక్షురాలిగా ఎన్టీఆర్ పెద్ద కుమార్తె పురందేశ్వరి కొనసాగుతున్నారు. గతంలో పురందేశ్వరి ? చంద్రబాబు కుటుంబాలకు మధ్య విభేదాలు ఉండేవి. ఆ తర్వాత వారు కలిసి పోయారు.



అనంతరం ప్రాయశ్చిత్త దీక్ష విరమణ
వేదాశీర్వచనం చేసిన పండితులు
కూతుళ్లతో కలసి తిరుమల శ్రీవారి దర్శనం
చిన్నకూతురుతో డిక్లరేషన్ ఇచ్చిన పవన్

## శ్రీవారిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్



తిరుమల, : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన పవన్... దీక్ష విరమణ కోసం తిరుమలకు వచ్చారు. మంగళవారం కాలిబాటన తిరుమలకు వచ్చిన ఉపముఖ్యమంత్రి బుధవారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. తన ఇద్దరు కుమార్తెలతో కలిసి మహాద్వారం గుండా ఆలయంలోకి పవన్ ప్రవేశించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఆయనకు టీటీడీ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం తన ఇద్దరు కుమార్తెలతో కలిసి పవన్ శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం సమయంలో వారాహి డిక్లరేషన్ బుక్‌ను స్వామి వారి పాదాల వద్ద ఉంచి ఆశీస్సులు పొందారు. ఆ పుస్తకాన్ని చేత పట్టుకొని ఆలయం వెలుపల మీడియాకు ప్రత్యేకంగా చూపించారు. సనాతన ధర్మానికి సంబంధించిన అంశాలతో బుక్‌ను రూపొందించినట్లు సమాచారం. గురువారం వారాహి సభలో పుస్తకంలోని అంశాలను ప్రజలకు డిప్యూటీ సీఎం తెలియజేయనున్నారు.



## గాంధీ, శాస్త్రిలకు కెటిఆర్ నివాళి

### కాంగ్రెస్ పాలనపై గాంధీలు స్పందించాలని సూచన

హైదరాబాద్, : కాంగ్రెస్ ప్రభుత్వం అమానవీయంగా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బలహీనుల పట్ల కర్కశత్వంతో వ్యవహరించాల్సిన అవసరం లేదని హితవు పలికారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్ర పటాలకు కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సత్యాగ్రహంతో ప్రపంచాన్ని మేల్కొలిపిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు. నెల్సన్ మండేలా లాంటి నాయకులకు స్ఫూర్తినిచ్చిన గొప్ప వ్యక్తి గాంధీజీ అని అన్నారు. సమాజంలో ఉండే అత్యంత బలహీనమైన వ్యక్తిని, ఆ సమాజం, ఆ ప్రభుత్వం ఎట్లా ఆదరిస్తున్నదనే దాన్నిబట్టి ఆ ప్రభుత్వం, వ్యవస్థ యొక్క గొప్పతనం తెలుస్తుందని మహాత్మా గాంధీ గారు స్వయంగా చెప్పారని కేటీఆర్ తెలిపారు. ఈ మాట సరిగ్గా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇప్పుడు గుర్తు చేయాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో రాష్ట్రంలోని పేదలు బాధపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ అమానవీయ పాలనపై ఢిల్లీలోని ప్రస్తుత గాంధీలు స్పందించాలని కోరారు. డీపీఆర్ లేకుండా ఇండ్లు కూలగొట్టే ప్రయత్నాలను విరమింపజేయాలని విజ్ఞప్తిచేశారు. దీనిపై మానవత్వంతో ముందడుగు వేయాలన్నారు.



## హైడ్రా చుట్టూ.. రాజకీయాలు

### రాజకీయ పార్టీలకు హైడ్రానే ఆయుధం

హైదరాబాద్,: తెలంగాణ రాజకీయానికి కేంద్ర బిందువుగా మారిపోయింది హైడ్రా. తెలంగాణాలోని మూడు ప్రధాన పార్టీలిప్పుడు మైలేజీ కోసం హైడ్రా చుట్టూనే పావులు కదుపుతున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ కూడా హైడ్రా కేంద్రంగానే పొలిటికల్ యాక్టివిటీస్ ను పెంచుతున్నాయి. ఓవరాల్‌గా చెప్పాలంటే రాష్ట్రంలో మిగిలిన పొలిటికల్ యాక్టివిటీస్ అన్నీ హైడ్రాతో పక్కకెళ్లిపోయాయి. ఇప్పుడు రాజకీయ పార్టీలకు హైడ్రానే ఆయుధంగా మారింది.

## గాంధీ జయంతి సందర్భంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన మాతృశ్రీ బైక్ పాయింట్ అధినేత,దంటిక అశోక్ యాదవ్



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 2,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు నయీమ్ షరీఫ్,కు నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన మాతృశ్రీ బైక్ పాయింట్ అధినేత దంటిక అశోక్ యాదవ్. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,రాత్తుపల్లి యాదయ్య, రాచకొండ రమేష్ బాబు,ఉప్పల నాగరాజు,అందే నరేష్ యాదవ్,చిలువేరు రమేష్, చిలువేరు శివలింగం,బల్గూరి శివ,చిలువేరు సోమయ్య, బల్గూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు



సంస్థ నారాయణపురం అక్టోబర్2(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల ప్రజా పరిషత్ నారాయణపురం కార్యాలయంలో గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో కె, నరసింహారావు,ఇంచార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.శ్రీనివాసరెడ్డి,సూపరింటెండెంట్,ప్రశాంతి ఏపీఓ,కార్యాలయ సిబ్బంది,ఈజీఎస్ సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్లు, తదితరులు,పాల్గొన్నారు.

## బి ఎల్ ఆర్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు



మిర్యాలగూడ అక్టోబర్ 2 (నిజం న్యూస్). జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కాంగ్రెస్ నాయకులతో కలిసి గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.తర్వాత కాలినడకన గాంధీ విగ్రహం వద్దకు వెళ్లి డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, పలు స్వచ్ఛంద సంస్థలు, కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్‌తో కలిసి పూలమాలలు వేసి గాంధీ గారికి నివాళులు అర్పించారు.అనంతరం "నేను నా మిర్యాలగూడ" కార్యక్రమం కింద ప్లాస్టిక్ కవర్ల నియంత్రణలో భాగంగా కంపోస్టబుల్ కవర్స్‌ను ప్రారంభించారు. ప్లాస్టిక్ కవర్ల నియంత్రణకు కృషి చేస్తామనే ప్రమాణాన్ని నాయకులు తీసుకున్నారు. స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమం కింద పట్టణంలోని రోడ్లను శుభ్రం చేశారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూడా గాంధీ గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో డాక్టర్లతో కలిసి గాంధీ గారి చిత్ర పటానికి నివాళులు అర్పించి కంపోస్టబుల్ కవర్స్ ప్రారంభించారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు



పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దే ఎమ్మెల్యే పిలుపు

మిర్యాలగూడ అక్టోబర్ 2 (నిజం న్యూస్)

ఈరోజు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మరియు పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, పిసిసి డిలిగేట్ మెంబర్ చిరుమరి కృష్ణయ్య తదితరులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దుటకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. ప్రజలు ఇకముందు ప్లాస్టిక్ వినియోగం తగ్గించి, మిర్యాలగూడ పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చేందుకు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్, సీనియర్ నాయకులు బైబెల్లి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, తమ్ముడుబోయిన అర్జున్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ చిలుకూరి బాలు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సలీం, ఎన్ ఎ స్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఆరిఫ్, వేములపల్లి మండల అధ్యక్షుడు మాలికాంత రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల బకా రెడ్డి, ఎస్సీ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ నర్సింగ్ వెంకటేశ్వర్లు, ఓబిసి సెల్ స్టేట్ కోఆర్డినేటర్ మీరు శ్రీనివాస్, కౌన్సిలర్లు దేషిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, స్టార్ క్యాంపింగ్ చైర్మన్ పోలగానే వెంకటేష్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు సారెడ్డి శంకర్ రెడ్డి, మేడ వెంకట రెడ్డి, కిష్టాపురం మాజీ సర్పంచ్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నియమితులైన శ్రీను నాయక్ కి సన్మానం



చల్లూరి మురళీధర్ రెడ్డి,మునగాల రమణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం అక్టోబర్ 2 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపూర్ మండల అధ్యక్షులుగా నియమితులైన శ్రీను నాయక్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన భువనగిరి పార్లమెంట్ సీనియర్ నాయకులు చల్లూరి మురళీధర్ రెడ్డి,నారాయణపూర్ మండలం సీనియర్ నాయకులు మునగాల రమణారెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెడ్యానాయక్,నరసింహ్మ, మహమ్మదాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు సురేష్,తదితరులు పాల్గొన్నారు,పాల్గొన్నారు

## మిర్యాలగూడ బిఆర్ఎస్ ఆఫీస్ లో గాంధీ జయంతి ఘన నివాళి



మిర్యాలగూడ, అక్టోబర్ 2(నిజం న్యూస్ ).

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీకి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్ ముఖ్య అతిథిగా పాల్గొని గాంధీ గారిని స్మరించుకున్నారు. ఆయన మాట్లాడుతూ, "సత్యాగ్రహం ద్వారా మహాత్మా గాంధీ భారతదేశాన్ని స్వాతంత్ర్యం దిశగా నడిపిన మహానాయకుడు. గాంధీ గారి ఆలోచనలు ప్రపంచాన్ని ప్రభావితం చేశాయి. అమెరికాలో మార్టిన్ లూథర్ కింగ్, దక్షిణాఫ్రికాలో నెల్సన్ మండేలా వంటి మహానాయకులకు ఆయన స్ఫూర్తినిచ్చారు" అని తెలిపారు.

"గాంధీ గారి ఆలోచనలు నేటికీ సమాజంలో మార్పు తీసుకురావడంలో ప్రాముఖ్యమున్నాయి. ఆయన ప్రవర్తించిన సత్యం, అహింసా మార్గాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిచ్చేలా ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రజలందరికీ గాంధీ జయంతి శుభాకాంక్షలు" అని షోయబ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీ తులసి రామ్ నాయక్, మాజీ సర్పంచ్ రవి నాయక్, జక్క నాగేశ్వరరావు, అంజి యాదవ్, శ్రీకాంత్, రాజ్ కుమార్, మహేష్, అశోక్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో లియాఫీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ



మిర్యాలగూడ, అక్టోబర్ 02,(నిజం న్యూస్)

స్థానిక మిర్యాలగూడ ఎల్ఐసి కార్యాలయ ఆవరణలో బుధవారం రోజు లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (లియాఫీ) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.లియాఫీ ఆవిర్భావం సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి, సభ్యులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న లియాఫీ ఆల్ ఇండియా నాయకులు బొబ్బ ఇంద్రారెడ్డి, జోనల్ నాయకులు రాపోలు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, 1964లో స్థాపించిన లియాఫీ 60 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏజెంట్ల హక్కుల కోసం ఎన్నో విజయాలు సాధించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఏజెంట్ల గ్రాట్యూటి, గ్రూప్ ఇన్సూరెన్సు, క్లబ్ మెంబర్స్ బెనిఫిట్స్ వంటి ఎన్నో ప్రయోజనాలు తీసుకువచ్చామని, ఇంకా మిగిలిన సమస్యలను త్వరలోనే సాధించేందుకు కృషి చేస్తున్నామని వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జోనల్ నాయకులు బండి వజ్రారెడ్డి, మిర్యాలగూడ బ్రాంచ్ అధ్యక్షులు జర్పుల హనుమంతు నాయక్, కార్యదర్శి వనం వేదమూర్తి, కోశాధికారి కర్నాటి శేఖర్, లియాఫీ మిత్రులు, మరియు ఇతర ఏజెంట్లు పాల్గొన్నారు.

## నేటి నుంచి బతుకమ్మ పండుగ సంబరాలు



కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,నారాయణపురం మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ చందర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్2,(నిజం చెపుతాం):మునుగోడు నియోజకవర్గం లోని పలు మండలాల గ్రామాలకు చెందిన ఆడపడుచులు అక్కాచెల్లెళ్లు,అందరూ కలిసి కట్టుగా చేసుకునే పండుగే,బతుకమ్మ పండుగ,రంగురంగుల పూలను శిఖరంగా పేర్చి ఆపైన గౌరమ్మను ఉంచి.మహిళలంతా కలిసి ఆనందంగా చేసుకునే బతుకమ్మ పండుగ.నేటి నుంచి మహిళలు రోజుకో విధమైన బతుకమ్మలను పేర్చి చెరువులలో నిమజ్జనం చేస్తుంటారు.బుధవారం అమావాస్య నాడు ఎంగిలిపూల బతుకమ్మను తీర్చారు.మరుసటి రోజు నుంచి అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ,నానే బియ్యం బతుకమ్మ,అట్ల బతుకమ్మ,అలిగిన బతుకమ్మ, పెద్ద బతుకమ్మ,అంటూ అందరూ మహిళలు కలిసికట్టుగా జరుపుకునే మన తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పండుగ అని ఆమె అన్నారు అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



అడవిదేవులపల్లి:అక్టోబర్ 02(నిజం న్యూస్)

అక్టోబర్ 02 గాంధీ జయంతిని పురస్కరించుకొని అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అడవిదేవులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలు నాయక్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగాకార్యకర్తలు మాట్లాడుతూ గాందేయవాదాన్ని పునికి పుచ్చుకొని ప్రజా ప్రభుత్వంలో గ్రామ స్వరాజ్యం సాధించాలని ప్రభుత్వం అందించే ఫలాలను ప్రజలకు వారధిగా ఉంటూ మనమంతా పేదప్రజల కష్టాలను తీర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలోబండి నాగేశ్వరరావు, కొర్ర అశోక్ నాయక్, లాలూ నాయక్, బండి నరసింహా నాయుడు, నారాయణ, మోతిలాల్, దశ్రు నాయక్, గుండా శ్రీను,నాగ, తులసియా,చిరంజీవి, దేశ్యా, హాము తదితరులు పాల్గొన్నారు.

## కాల్వపల్లి మాజీ సర్పంచ్ గుంటి కమలమ్మ మృతి

రాజాపేట,అక్టోబర్2(నిజంచెపుతాం)



రాజాపేట మండలం కాల్వపల్లి మాజీ సర్పంచ్ గుంటి కమలమ్మ (80) అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందారు.2001 నుండి 2006 వరకు గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఉత్తమ సేవలందించారు.మాజీ సర్పంచ్ కమలమ్మ భౌతిక కాయానికి తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గుంటి మధుసూదన్ రెడ్డి, రాజపేట మాజీ జెడ్పిటిసిబిక్షపతి గౌడ్,నాగిర్తి జనార్దన్ రెడ్డి, ఎంఈఎఫ్ జిల్లా ఇంచార్జి ఇంజ మహేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంజ నరేష్ తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు. అంత్యక్రియలకు బంధుమిత్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## జాతి పిత మహాత్మా గాంధీ కి నివాళులు అర్పించిన మోకు దెబ్బ సంఘం నాయకులు



ఆలేరు అక్టోబర్ 2 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలో బుధవారం నాడు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు దూడల రమేష్ గౌడ్,జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్,మండల కార్యదర్శి దూడల సాగర్ గౌడ్ లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఆనాడు స్వాతంత్రం కోసం ఉప్పు సత్యాగ్రహం నిర్వహించి హింస వాదం లేకుండా భారత దేశానికి స్వాతంత్రం తెచ్చిన గాంధీ పిత అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీమాగానీ సంతోష్ గౌడ్,నమిలే రాజయ్య గౌడ్,గడ్డమీది రాజుగౌడ్,మాసాపేట నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వీసీల నియామకాల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలి



ఐదుగురు బీసీలను వీసీలుగా నియమించాలి........ లింగంగౌడ్

మిర్యాలగూడ అక్టోబర్ 2 (నిజం న్యూస్

తెలంగాణ రాష్ట్రంలోని 10 యూనివర్సిటీలకు రాష్ట్ర ప్రభుత్వం నూతన వైస్ ఛాన్స్ లర్లను ఏర్పాటు చేస్తున్న సందర్భంగా సామాజిక న్యాయం పాటించి జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు ఐదు యూనివర్శిటీలకు వీసీలను నియమించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే,ఎంపీ టికెట్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం చేసిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం పాటించి నీతి, నిజాయితీ అనుభవం కలిగిన వారినీ వీసీలుగా నియమించి విశ్వ విద్యాలయాల ప్రతిష్టను కాపాడాలని అన్నారు.బందు ప్రీతి,రాజకీయ అండదండలు ఉన్న వారిని గాకుండా ఉన్నత విలువలు గలవారిని వీసీలుగా నియమించాలని లింగంగౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ని కోరారు.

## అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలి



పేదల ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం అందించాలి.

ఎంఏ ఇక్బాల్ సిపిఎం పట్టణ కార్యదర్శి

ఆలేరు అక్టోబర్ 2 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సిల్క్ నగర్,క్రాంతి నగర్ లలో సిపిఎం సబ్ శాఖా సమావేశము కటకం సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ.ఇక్బాల్ మాట్లాడుతూ పట్టణంలో ఉన్నటువంటి పేదలు దాదాపు 15 సంవత్సరాలుగా తెల్ల రేషన్ కార్డులకు నోచుకోలేదని అనేక మంది వివాహాలు చేసుకుని సొంత కుటుంబాలు ఏర్పాటు చేసుకున్న వారి కుటుంబాలను గుర్తించి తెల్ల రేషన్ కార్డులను ఇవ్వడంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరి లాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తాత్సారం చేస్తుందని,వెంటనే అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని అదేవిధంగా పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని వెంటనే ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు %శ్రీ%.గత 11 సంవత్సరాలుగా పేదల ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వాలు సహాయం చేయకపోవడం వలన అనేకమంది నూతనంగా వివాహాలు చేసుకున్న వారు ఆలేరు పట్టణ ప్రాంతానికి బతుకు తెరువు నిమిత్తం వచ్చినవారు గత 20 సంవత్సరాలుగా అద్దె ఇండ్లలో నివాసం ఉంటున్నారని వెంటనే పేదల సొంతింటి కలను నెరవేర్చాలని అన్నారు.ఈ మహాసభలో నూతన కార్యదర్శిగా రాజేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు మొరిగాడి రమేష్,ఘనగాని మల్లేష్,కటకం సుదర్శన్,కందిగట్ల శ్రీను,బోనగిరి గణేష్,ఎక్కాల్ దేవి భాస్కర్,ఎండి మతిన్ ఎండి.అమీర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



మిర్యాలగూడ అక్టోబర్ 2 (నిజం న్యూస్)

గాంధీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని, సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ గారి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడినాయి. ఈ వేడుకలో కార్యాలయ సిబ్బంది, సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ గారు ఈ సందర్భంగా మహాత్మా గాంధీ గారి సేవలను ప్రస్తావిస్తూ, "గాంధీజీ గారు దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహిస్తూ అహింస, సత్యాగ్రహం వంటి విలువలను ప్రపంచానికి పరిచయం చేశారు. ఆయన చూపిన మార్గం ద్వారా ప్రజలు సమాజంలో సమానత్వం, న్యాయం సాధించగలిగారు. ఆయన చేసిన కృషి యువతకు స్ఫూర్తిదాయకం," అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ జీవితంపై ప్రదర్శనలు, ప్రత్యేక ప్రసంగాలు కూడా నిర్వహించారు. పాల్గొన్నవారంతా గాంధీ గారి పట్ల తమ గౌరవాన్ని తెలియజేసారు.

## మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా నూతన గాంధీ విగ్రహన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో అల్పాహారం అందజేత...

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 02(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని నూతన విగ్రహ ఆవిష్కరణకు విచ్చేసిన మన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహన్ని ఆవిష్కరించారు. అలాగే కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసిసెక్రెటరీ ప్రమోద్ కుమార్ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, టౌన్ ప్రెసిడెంట్ కూర వెంకటేష్, స్థానిక కౌన్సిలర్ గంగాభవాని గాంధీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న వారికీ సేవాదళ్ ఆధ్వర్యంలో అల్పాహారం అందజేయడం జరిగింది. జిల్లా జనరల్ సెక్రెటరీ ఎండి వాజిద్ బెండ బాలరాజ్ కౌన్సిలర్ పడిగెల ప్రదీప్ భాష బోయిన రాజేష్ నరసింహం మైనార్టీ లీడర్ ముల్తానుషా టౌన్ సేవర్ధన్ ఇంచార్జ్ సోమ రవీందర్ రెడ్డి టౌన్ ప్రెసిడెంట్ కాలియా స్వాతి రేవంత్ సేన అధ్యక్షులు ఎండి.నజీర్ కౌన్సిలర్ సల్లావుద్దీన్ చల్లగురుగుల రఘుబాబు బ్లెండర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు దసరా కానుక




రామన్నపేట అక్టోబర్ 2 (నిజం చెపుతాం)

మండల కేంద్రంలోని శ్రీ చైతన్య హై స్కూల్ 2008-09 బ్యాచ్ మరియు 2001 నుండి 2009 పూర్వ విద్యార్థుల అందరి సహకారంతో నల్లగొండ జిల్లా పానగల్లులోని చారుమతి చైల్డ్ కేర్ అనాధ పిల్లలకు దసరా కానుకగా బుధవారం గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి జయంతుల సందర్భంగా కొత్త బట్టలు అందించారు. అనంతరం భోజనాలు ఏర్పాటు చేసి పిల్లలందరికీ వడ్డించారు. ఈ సందర్భంగా ఎర్ర వెంకటేష్ మాట్లాడుతూ ఇలాంటి అనాధ పిల్లల కోసం మునుముందు నా మిత్రుల సహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఇన్చార్జి నాగసేనా రెడ్డి, రాంరెడ్డి, శ్రీను రాజేష్ మరియు ట్రస్ట్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ



ఆలేరు అక్టోబర్ 2 (నిజం చెపుతాం)

స్వాతంత్ర్య సమరయోధులు మహనీయులు జాతిపిత మహాత్మా గాంధీ మరియు లాల్ బహుదూర్ శాస్త్రి ల జయంతి సందర్భంగా వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ దవాఖానాలో బుధవారం నాడు రోగులకు బ్రెడ్ మరియు పండ్లను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఐడియా శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి సారాబ్ సంతోష్,ఉపాధ్యక్షుడు తోట ప్రశాంత్,సభ్యులు మణికంఠ,బిల్దే సంతోష్,ఆర్యవైశ్య సంఘం నాయకులు గార్లపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రముఖ విద్యావేత్త దరిపల్లి అనంత రాములు గారి జ్ఞాపకార్థం అవార్డుల పురస్కారం




సాంఘిక నాటకం అలలు లేని సముద్రం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 02(నిజం చెపుతాం)

జాతిపిత మహాత్మా గాంధీ గారి జన్మదిన శుభాకాంక్షలు లతో అవార్డుల పురస్కారం స్వర్గీయ దరిపల్లి అనంతరాములు గారి జ్ఞాపకార్థం స్వర్గీయ కత్తి కాంతారావు కళాపరిషత్ వారు సమర్పించు శ్రీ దరిపల్లి నవీన్ కుమార్, దరిపల్లి ప్రవీణ్ కుమార్, దరిపల్లి కిరణ్ కుమార్ గారి సౌజన్యంతో అలలు లేని సముద్రం సాంఘిక నాటకం నకు ముఖ్యఅతిథిగా ప్రముఖ రచయిత శ్రీ తిరునగరి శ్రీనివాస్,గౌరవ అతిథి శ్రీ రవి గారు హెచ్.ఎం.టీవీ ఆలేరు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి శ్రీ తిరునగరి శ్రీనివాస్ ప్రముఖ రచయిత మాట్లాడుతూ...భక్త మార్కండేయ నాట్యమండలి స్థాపించిన నాటి నుండి ఎన్నో పౌరాణిక నాటికలు చేసినారని,తద్వారా ఎన్నో అవార్డులను ఈ సంస్థ ఆధ్వర్యంలో తీసుకున్నారని అన్నారు. కృషి ఐటిఐ శ్రీ సాయి కృప కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... అంతరించిపోతున్న సురభి,పౌరాణిక, సాంఘిక,నాటికలకు జాతీయ రంగస్థల నటులు అంతర్జాతీయ స్థాయి అవార్డు గ్రహీత టి రాము గారు జీవం పోస్తున్నారని, మా తండ్రిగారు ప్రముఖ విద్యావేత్త దరిపల్లి అనంతరములు గారి జ్ఞాపకార్థం నేడు మా కళాశాల ప్రాంగణంలో సాంఘిక నాటకం నిర్వహించినందుకు మాకు ఎంతగానో సంతోషంగా ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో తారాగణం కుందుర్తి వెంకటకృష్ణ,గురుమూర్తి, సుందరమ్మ,సురభి శేషు కుమారి,సురభి ప్రియాంక,కత్తి సుందరమ్మ, త్రిమూర్తులు,గోవిందు, రాము,ఇంద్ర,శ్రీకాంత్ మొదలగువారు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



మునుగోడు అక్టోబర్ 02 (నిజం న్యూస్): ఈరోజు మహాత్మాగాంధీలి జయంతి సందర్భంగా గౌరవ శాసనసభ్యులు టైగర్ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో పాల్గొన్నమునుగోడు మాజీ ఎంపీపీ పోలగోని సత్యం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నన్నూరు విష్ణువర్ధన్ రెడ్డి, మునుగోడు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, మునుగోడు మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి, మాజీ కోఆప్షన్ రఫీక్, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్, కాంగ్రెస్ నాయకులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ జాల వెంకన్న, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, మాజీ సర్పంచ్ జక్కల శ్రీను,సాగర్ల లింగస్వామి, పాలకూరి యాదయ్య, చెరుకు వెంకన్న, గ్రామ శాఖ దండు యాదయ్య, గ్రామ శాఖ ఏపూరి యాదయ్య, గుండు చిన్న కిష్టయ్య , యూత్ నాయకులు జాల బచ్చి జప్రసాద్, జాజుల%య జ% గౌడ్,ఏర్పుల అంజయ్య, దుబ్బ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు...

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు




మునుగోడు అక్టోబర్ 02 (నిజం న్యూస్): ఈరోజు మహాత్మాగాంధీలి జయంతి సందర్భంగా గౌరవ శాసనసభ్యులు టైగర్ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో పాల్గొన్నమునుగోడు మాజీ ఎంపీపీ పోలగోని సత్యం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నన్నూరు విష్ణువర్ధన్ రెడ్డి, మునుగోడు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, మునుగోడు మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి, మాజీ కోఆప్షన్ రఫీక్, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్, కాంగ్రెస్ నాయకులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ జాల వెంకన్న, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, మాజీ సర్పంచ్ జక్కల శ్రీను,సాగర్ల లింగస్వామి, పాలకూరి యాదయ్య, చెరుకు వెంకన్న, గ్రామ శాఖ దండు యాదయ్య, గ్రామ శాఖ ఏపూరి యాదయ్య, గుండు చిన్న కిష్టయ్య , యూత్ నాయకులు జాల బచ్చి జప్రసాద్, జాజుల%య జ% గౌడ్,ఏర్పుల అంజయ్య, దుబ్బ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు...

## మహాత్మా గాంధీ గారి 155వ జయంతి వేడుకలు - లావూరి రవీందర్ నాయక్ ప్రసంగం



మిర్యాలగూడ అక్టోబర్ 2 (నిజం న్యూస్)

తెలంగాణ రాష్ట్రం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో జాతిపిత మహాత్మా గాంధీ గారి 155వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు లావూరి రవీందర్ నాయక్, గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దీరావత్ కోటియా నాయక్, గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి కే మధు నాయక్, మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ అధ్యక్షుడు కిషన్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం డివిజన్ నాయకుడు ధీరావత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లావూరి రవీందర్ నాయక్ మాట్లాడుతూ, "మహాత్మా గాంధీ గారి గొప్పతనం మాటల్లో చెప్పలేనిది. దేశ స్వాతంత్రం కోసం ఆయన చేసిన త్యాగాలు భారత ప్రజలకు చిరస్మరణీయంగా నిలుస్తాయి.కార్యక్రమం ముగింపులో గాంధీ గారి సేవలు, సిద్ధాంతాలను ప్రతీ ఒక్కరు ఆచరించాలని కోరుతూ, దేశ భవిష్యత్తును గాంధీ గారి మార్గదర్శకంతో ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## సామాజిక న్యాయం కై సమరం సాగిద్దాం..

– ఆర్థిక సమానత్వం కోసం పోరాడుదాం..




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 02(నిజం చెపుతాం)

తరతరాలుగా కొనసాగుతున్న కుల వివక్షకు వ్యతిరేకంగా ఆత్మగౌరవం కోసం,కుల నిర్మూలన కోసం సామాజిక న్యాయంకై సమరం సాగిస్తూ ఆర్థిక సమానత్వం కోసం ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం తెలంగాణ తొలి రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండమడుగు నర్సింహ, జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణలు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రమైన భువనగిరిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టాచ్ దగ్గర కెవిపిఎస్ ఏర్పడి 26 వసంతాలు పూర్తయిన సందర్భంగా కెవిపిఎస్ జెండాను జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ ఆవిష్కరించిన అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నర్సింహ, కృష్ణలు మాట్లాడుతూ... ఆనాడు కులవివక్ష , అంటరానితనానికి వ్యతిరేకంగా ఆత్మగౌరవం కోసం,సమానత్వం సాధించడానికి చారిత్రాత్మక అనవసరంగా 1998 అక్టోబర్ 2న కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఏర్పడిందన్నారు. దళితులు ఏ స్థాయిలో అధికారంలో ఉన్నవారు వివక్షతను ఎదుర్కొంటున్నారని లాస్ట కు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు, మంత్రులకు ఎమ్మెల్యేలకు,రాష్ట్రపతి కూడా వివక్షతకు ఏదో రకంగా గురవుతున్నారని ఆవేదన వెలుబుచ్చారు. పదేండ్ల మోడీ పాలనలో దళితల,గిరిజనల, మహిళలపై దాడులు 300 రెట్లు పెరిగాయని విమర్శించారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని ఎత్తివేసి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలనే కుట్రలు చేస్తున్నారని ఈ కుట్రలను దళిత, సామాజిక సంఘాలు ఐక్యంగా తిప్పికొట్టాలని ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య,పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సుర్వంగ శివలింగం,ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయక్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కిషోర్,జిల్లా నాయకులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జాతిపితకు నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు



ఆలేరు అక్టోబర్ 2 (నిజం చెపుతాం)

సత్యాగ్రహమే అయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్చా స్వాతంత్ర్యాన్ని అందించిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆవిరి పట్టణ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ చౌరస్తా వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య మరియు ఆలేరు బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బేతి రాములు,కో ఆప్షన్ నెంబర్ సీసా రాజేష్ గౌడ్,మాజీ సర్పంచ్ చింతకింది మురళి,సీనియర్ నాయకులు సముద్రల కుమార్,చింత కింది రామానుజం,సరాబ్ సంతోష్,కుతటి అంజన్ కుమార్,గిరిరాజు వెంకటయ్య,ఎండీ.ఫయాజ్ ,సీసా సత్తయ్య గౌడ్,నాగ బండి,నాగేందర్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

చౌటుప్పల్,అక్టోబర్ 2(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మండలం ధర్మాజీ గూడెం గ్రామ బిఆర్ఎస్ పార్టీకి చెందిన 3వ వార్డు తాజా మాజీ వార్డ్ మెంబర్ వల్లబోతు కృష్ణ,బిఆర్ఎస్ నాయకులు లింగాల వరదరాజు–సునీత దంపతులు బుధవారం లక్కారంలోని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు సభ్యులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## "బహుజన బతుకమ్మ ఉత్సవమే కాదు మహెూద్యమం"




– అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య చైర్మెన్ విమలక్క

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 02(నిజం చెపుతాం)

బహుజన బతుకమ్మ ఉత్సవమే కాదు మహెూద్యమం అని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య చైర్మెన్ విమలక్క అన్నారు. బహుజన బతుకమ్మ కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా మంచుప్పల వెళు న్న బృందం అరుణోదయ రాష్ట్ర కమిటి సభ్యులు భాస్కర్ నాయక్ ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలోని జగజీవన్ రామ్ విగ్రహం వద్ద ప్రజా సంఘాలు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనడం జరిగింది.ఈసందర్భంగా విమలక్క మాట్లాడుతూ... ఈ నెల 02వ తేది నుండి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్న బహుజన బతుకమ్మ కార్యక్రమంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు,ప్రకృతి ప్రేమికులు,సామాజిక ప్రజా సంఘాల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పొత్నక్ ప్రమోద్ కుమార్, కౌన్సిలర్ వెంకట్ నర్సింగ్ నాయక్,పడిగెల ప్రదీప్, లంబడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్,జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్,పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుతాడి సురేష్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త నర్సింహ స్వామి,బిసి ఉద్యోగుల సంఘం మాటూరి అశోక్,శక్తి మిషన్ వ్యవస్థాపకులు కర్తాల శ్రీనివాస్,అందే సాయి, లాయక్ అహ్మద్,కొత్త బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ టిడిపి కేంద్ర కార్యాలయం లో ఘనంగా మాహాత్మ గాంధీ జయంతి వేడుకలు




చౌటుప్పల్,అక్టోబర్ 2(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో అక్టోబర్ 2 మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగ తెలుగు దేశం పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మరియు చౌటుప్పల్ మండలం అద్యక్షుడుబడుగు లక్ష్మయ్య ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి వారి జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ గాంధీ కన్న కలలు అమలుకవాలని,వారు ఇచ్చిన సందేశం పేద ప్రజల బాగోగుల కొరకు ఎంతో కృషి చేశారన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో నడిపించిన తీరు వలన స్వతంత్రం మనకు దక్కినదని, వారి ఆశయాలు నెరవేర్చాలని ప్రభుత్వాలను కోరినారు.బాపూజీ స్ఫూర్తి దేశానికి ఆదర్శంఅన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వర్కల వెంకటేశం గౌడ్,టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు సుంకరి జంగయ్య గౌడ్,మండల పార్టీ ఉపధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మరగోని అశోక్ గౌడ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలివేరు రాజు,పాశం రఘుపతి, గోవిందా చారి,యాట వెంకటేశం,తడక కోటేశ్వర్,సిలివేరు గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ స్మారక భవనంలో మహాత్మా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ఉత్సవాలు



చౌటుప్పల్,అక్టోబర్ 2(నిజం చెపుతాం):

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోనిరాజీవ్ స్మారక్ భవనంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మరియు మాజీ జడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో

లాల్ బహుదూర్ శాస్త్రి మరియు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి,మండల అధ్యక్షుడు బోయ దేవేందర్,టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, రామాలయ గుడి చైర్మన్ బొబ్బిల్ల మురళి,బొడిగె బాలకృష్ణ,మమ్మద్ ఖయ్యూం,నల్ల నరసింహ,ఆవుల యేసు,ఎండీ యేజాస్,ఎర్ర లింగస్వామి,మాదాని గోపాల్ బండమీది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



పూలమాలవేసి నివాళు లర్పించిన జనసేన మండల అధ్యక్షులు పర్నె శివారెడ్డి

చౌటుప్పల్,అక్టోబర్2 (నిజం చెపుతాం):

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లక్కారంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.జనసేన పార్టీ మండల అధ్యక్షులు పర్నె శివారెడ్డి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ మనం ఇలా స్వేచ్ఛగా జీవించగలుగుతున్నా మంటే దానికి కారణం ఎందరో మహానుభావుల బలిదాన త్యాగ ఫలితమేనని,సత్యాగ్రహమే మార్గంగా,అహింసే ఆయుధంగా మలిచి భారతదేశానికి పరాయి పాలన నుండి విముక్తి కలిగించిన మహనీయుడు, స్ఫూర్తిప్రదాత మహాత్మా గాంధీ అని ఆ మహానుభావుని జయంతి సందర్భంగా జనసేన పార్టీ తరఫున ఘననివాళులు అర్పించటం తమ బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో బత్తిని గణేష్,బంగారు అంజి,అంతటి లోకేష్,చెరుకు లింగస్వామి,వెన్ను శివరాం,సరికొండ సంజు,వెంకటేష్ మరియుజన సైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.



వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు గెల్లి లక్ష్మీనారాయణ లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో.

నేరేడుచర్ల అక్టోబర్ 2 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల ప్రధాన పట్టణ కూడలిలో 02/10/2024 న గాంధీ జయంతి సందర్భంగా సెంటర్లో గాంధీ గారి చిత్రపటానికి పూలమాల ఆవిష్కరణ కార్యక్రమము జరుపనైనది తదుపరి పండ్ల పంపిణీ చేయనైనది ఇట్టి కార్యక్రమమునకు హాజరైన వారు వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి లక్ష్మీనరసింహారావు, గెల్లి లక్ష్మీ ప్రసన్న, సెక్రటరీ లు జూలూరి అశోక్,చెరుకు కవిత ట్రెజరర్లు తాళ్లూరి శ్రీనివాస్, గర్నె జ్యోతి,రాచకొండ శ్రీనివాస్ కందిబండ శ్రీనివాస్ ఊటుకూరు నటరాజ్ పాల్వాయి గోపాలకృష్ణ,చారి ఉప్పల పుల్లయ్య,పోలిశెట్టి వెంకటేశ్వర్లు రాచకొండ అంజయ్య , పాల్వాయి రమేష్, గజ్జల కోటేశ్వరరావురాచకొండ రవికుమార్, చెరుకు రాము, గర్నె వాసు, రాచకొండ శ్రవణ్,పోతుగంటి సత్యనారాయణ,గజవెల్లి వెంకటేశ్వర్లు, మా శెట్టి మోహన్, చెక్క లక్ష్మణ్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు

## తుంగతుర్తిలో ఘనంగా మహాత్ముడి జయంతి వేడుకలు



తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 2 నిజం చెపుతాం

భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని అహింసా పద్ధతి లో నడిపి స్వాతంత్ర్య ఫలాలు దేశ ప్రజలకు అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ.. వారియొక్క త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియచేయడం అందరి సామాజిక భాద్యత అని పలువురు నాయకులు అన్నారు . బుధవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా రాజకీయ చైర్మన్ తాటికొండ సీతయ్య ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న సంఘం నాయకులు మాశెట్టి వెంకన్న. కమటా లసత్యనారాయణ పోలవరపు సంతోష్ తల్లాడ బిక్షం తల్లాడ కేదారే తల్లాడ శ్రీను బండారు నాగన్న బండారు వినయ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ పట్టణ, మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న అధ్యక్షుడు రాంబాబు యాదవ్, ప్రవీణ్ రెడ్డి, ముత్యాల వెంకన్న అనుకు, వీరబోయిన రాములు, అజయ్ కుమార్ ముత్యాల వెంకన్న బొంకురి నాగయ్య, పులుసు ఉప్పలయ్య.. కొల్లూరి మహేందర్.. గడ్డం సూరయ్య.. భాస్కర్. లింగయ్య. ఉప్పలయ్య. వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి



గరిడేపల్లి ప్రతినిధి అక్టోబర్ 2 నిజం చెప్పుతాం:

మండలం కేంద్రంలో గరిడేపల్లి గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఆర్ సరోజ అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగింది, గ్రామ సభను ఉద్దేశించి ఎంపీడీవో ర్ సరోజన మాట్లాడుతూ 2025 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కొత్తగా చేయాల్సిన పనుల గురించి చర్చించడం జరిగింది, ఏపీఓ ఆర్ సురేష్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఇంకుడు గుంతలు, పశువుల షెడ్లు, తదితర పనులకు సంబంధించి దరఖాస్తులు చేసుకోవచ్చని తెలియజేయడం జరిగింది, అర్హత ఉండి పని కోరిన ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని, నూతన జాబ్ కార్డుల కోసం సంబంధిత పంచాయతీ కార్యదర్శుల నుంచి దరఖాస్తులను తీసుకువచ్చి మండల ఆఫీసులో అందించాలని తెలియజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ సరోజ, ఏపీఓ ఆర్ సురేష్, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ సరిత, బిల్ కలెక్టర్లు నర్సిరెడ్డి, సతీష్, వెంకన్న, అంగన్వాడీలు ఆశ వర్కర్లు, వీఓయే లు, ఏ ా న్ ఏం లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దిర్శించర్ల ఎన్టీఆర్ నగర్ దుబ్బల మీద కాలనీవాసులకు నీటి సమస్యను తీర్చిన గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి

**నిజం చెపుతాం న్యూస్ కథనానికి స్పందించి**

నేరేడుచర్ల అక్టోబర్ 2 ( నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మండలం దిర్శించర్లగ్రామపంచాయతీలో1/10/24/న రోజు దిర్శించర్ల గ్రామపంచాయతీ తాగునీటి సమస్య గురించి మహిళలు చేసిన ధర్నాకు పంచాయతీ కార్యదర్శి రమాదేవి హామీ ఇచ్చిన మేరకు బోరు బాగు చేయించి తాగునీటి సమస్యకు పరిష్కార మార్గం చూపింది గ్రామపంచాయతీ సిబ్బందితో బోర్ మోటర్ రిపేర్ చేయించి పైపులు వేసి బోర్ లో మోటర్ ఫిట్ చేపించి ఈరోజు దిర్శించర్ల దుబ్బల మీద కాలనీవాసులకు నీరు విడుదల చేశారు . ఎన్టీఆర్ నగర్ దుబ్బల మీద కాలనీవాసులు గ్రామపంచాయతీ కార్యదర్శికి రమాదేవి కి గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిజం చెపుతాం న్యూస్ కథనానికి స్పందించి వెంటనే బోర్ మోటర్ ఫిట్ చేపించి దిర్శించర్ల ఎన్టీఆర్ నగర్.దుబ్బలమీదకాలనీవాసులకు



పంచాయతీ బోర్ మోటర్ ద్వారా నీటీ సమస్యను తీర్చిన గ్రామపంచాయతీ కార్యదర్శి.

నిజం చెపుతాం న్యూస్ వార్త రాయటం వలన వెంటనే స్పందించిన అధికారులు బోర్ మోటార్ రిపేర్ చేపించి నీళ్లు వదలడం ద్వారా నిజం న్యూస్ కిప్రత్యేక అభినందనలు తెలిపిన గ్రామ ప్రజలు కాలనీ వాసులు.

## ఎక్సైజ్ దాడులు

హుజూర్ నగర్ అక్టోబర్ 2 (నిజం చెపుతాం)

గరిడేపల్లి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన దుగ్గి శ్రీనివాస్ అనే వ్యక్తి తమ ద్విచక్ర వాహనం హీరో హోండా ప్లైన్ పై సుమారు 3 లీటర్ల సారా మరియు 50కేజీల బెల్లం తరలిస్తూ ఉండగా గా సారా, బెల్లం తో పాటు వాహనం ను కాళ్వపల్లి వద్ద సీజ్ చేయడమైనదినిందితుని పై కేసు నమోదు చెయడమైనది.హుజూర్ నగర్ మండలంకి చెందిన షేక్ అబ్దుల్లా అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం పై సుమారు 50 కేజీల బెల్లం తరలిస్తూ ఉండగా గా , బెల్లం తో పాటు వాహనం బజాజ్ వి 12 ను రాయనిగూడెం గ్రామ శివార్లలో సీజ్ చేయడమైనది. నిందితుని పై కేసు నమోదు చెయడమైనది ఈ దాడుల్లో ఎస్సై లు వెన్నెల సిబ్బంది నాగయ్య, నాగరాజురవి కుమార్ బాలు పాల్గొన్నారు.

## కోదాడ మునిసిపాలిటీ కార్యాలయంలో లో గాంధీ జయంతి వేడుకలు

కోదాడ, అక్టోబర్ 02(నిజం చెపుతాం)



కోదాడ పట్టణ పరిధిలోని మునిసిపాలిటీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గాంధీ జయంతి సందర్భంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, మున్సిపల్ కమిషనర్ రమాదేవి జాతిపిత మహాత్మాగాంధి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వచ్ఛ హి సేవ కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రశంసపత్రాలు అందించి వారిని అభినందించారు. గత నెలలో భారీ వర్షాలు కురవడం వల్ల కోదాడ పట్టణం అంతా జలమయం అయింది, అలాంటి సందర్భంలో రిస్క్ తీసుకొని సేవలు అందించిన మున్సిపాలిటీ సిబ్బందినీ అభినందించి షీల్డ్ ,ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, షేక్ కాజా, ప్రగతి నాగేశ్వరరావు, నిరంజన్ రెడ్డి, భాస్కరరావు,బహజాన్, మేదర లలిత, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ఎర్నేని బాబు



కోదాడ, అక్టోబర్ 02(నిజం చెపుతాం)

హక్కుల సాధనకై శాంతియుత పోరాట మార్గాన్ని ప్రవచించి ఆచరణలో చూపిన మహాత్మ గాంధీ చిరస్మరణీయులు అయిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కోదాడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు కోదాడ పట్టణంలోని గాంధీ పార్కు నందు గల గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వేమూరి విద్యాసాగర్, నల్లూరి రవి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోదాల శంబమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం



కొల్లపూడి యోహాన్

హుజూర్ నగర్ అక్టోబర్ 2 నిజం చెపుతాం

హుజుర్నగర్ పట్టణం 14వ వార్డు పరిధిలో గత కొన్ని రోజుల క్రితం దైవ సన్నిధికి చేరిన మోదాల శంబమ్మ కుటుంబానికి 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల్లపూడి యోహాన్ మరియు కమిటీ ఆధ్వర్యంలో చిరు సహా 14వ వార్డు పరిధిలో కొన్ని రోజుల క్రితం చనిపోయిన మోదాల శంబమ్మ పేద కుటుంబం వారి కుటుంబానికి పెద్ద దిన కార్యక్రమానికి 25 కేజీల బియ్యం 14వ వార్డు అధ్యక్షులు కోల్లపూడి యోహాన్ మరియు మరియు కమిటీ ఆధ్వర్యంలో సహాయం చేయడం జరిగింది పెద్దలు మాట్లాడుతూ వార్డు పరిధిలో ఎవరికి ఏ ఇబ్బందులు జరిగిన ఇరిగేషన్ %o% పౌరసరఫరాల. మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఏ సహాయమైనా చేయడానికి ఎల్లవేళలా సహకరిస్తామని మాట్లాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కోల్లపూడి యోహాన్. పెద్దారపు రామకృష్ణ. దుగ్గి సైదులు. మామిడి అశోక్ .కోల్లపూడి కాంతయ్య. సురభి సైదమ్మ. శివనేని అబ్రహం. కోల్లపూడి ప్రవీణ్. మోదాల నవీ నజింకల గోపి తుపాకుల శ్రీను. పోలగాని నరసయ్య. పప్పుల వెంకన్న. మోదాల మంగమ్మ. రాళ్ల బండి మంగమ్మ. పెద్దారపు సాయమ్మ. కొమ్ము కమల. రాళ్ల బండి వెంకట నర్సమ్మ

## మహా రుద్రాభిషేకం కార్యక్రమం విజయవంతం చేయాలి

హుజూర్ నగర్ అక్టోబర్ 2 నిజం చెపుతాం



హుజూర్ నగర్ పట్టణంలో మొట్టమొదటి సారిగా 45 మంది నాగ సాధువులచే ఎన్ఎస్పి క్యాంప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 27న లోక కళ్యాణార్థం నిర్వహించనున్న మహారుద్రాభిషేకం కార్యక్రమం విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఆదివారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మహా రుద్రాభిషేకం కార్యక్రమం ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహా రుద్రాభిషేకం నిర్వహణ కమిటీ సభ్యుల గజ్జిప్రభాకర్ ఓరుగంటి నాగేశ్వరరావు యడ్లవిజయ్ కీతా మల్లికార్జున్ గుండా శ్రీనివాస్ కీత సుధాకర్ ఫ్రెండ్స్ ఫౌండ్రి శ్రీనుమేస్త్రీ శివాలయం చైర్మెన్ బెల్లంకొండ అమర్ గౌడ్ సాయిబాబా ఆలయం చైర్మెన్ త్రిపురమల్ల అంజయ్య సోమప్ప దేవాలయం చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ ఏలూరి రాంబాబు మాశెట్టి మోహన్ మట్టపల్లి లక్ష్మీనారాయణ వేమూరి సతీష్ ఓరుగంటి నరసింహారావు గుడిపాటి అనిల్ మట్టపల్లి గోపి బచ్చు రామరావు చిట్టీప్రోలు నాగేశ్వరరావు లు పాల్గొన్నారు

## పెన్ పహాడ్ లో ఘనంగా గాంధీ జయంతి

పెన్ పహాడ్ అక్టోబర్ 2 నిజం చెపుతాం:



పెన్ పహాడ్ లో గాంధీ జయంతి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మొదటి గ్రామ సభ కార్యదర్శి గోగుల నాగరాజు ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు గ్రామ సభ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅహింస, సత్యాగ్రహం ఆయుధాలుగా బ్రిటిష్ వారి నుండి మన దేశానికి స్వాతంత్ర్యం సంపాదించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. అదేవిదంగా మన పెన్ పహాడ్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 100 రోజులు ఉపాధి కల్పిస్తాం అని చెప్పారు ఉపాధి హామీ పథకం కింద పనులు కావాల్సిన వారు గ్రామ పంచాయితీ ఆఫీస్ కి వచ్చి అప్లికేషన్ పెట్టుకోవాలి అదేవిదంగా అప్లికేషన్ పెట్టుకునే వారు ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, జాబ్ కార్డు, అన్ని జిరాక్స్ తీసుకొని గ్రామపంచాయతీ ఆఫీసులో దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో టి ఏ ఏక స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత, వివో ఏ లు మమత, సరిత , సంఘ బంధం అధ్యక్షురాలు జానకి, ఆశా కార్యకర్త వెంకటరమణ ,కారోబార్ శ్రావణ్ కుమార్, ఉపాధి హామీ కూలీలు, పొదుపు సహాయక సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు , సంఘబంధం మహిళలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు....

## ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు



హుజూర్ నగర్ అక్టోబర్ 2 నిజం చెపుతాం

-ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్

హుజూర్ నగర్ : మహాత్మా గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం సహకారం అయ్యేలా యువత గాంధీజీ మార్గంలో పయనించాలని ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యరగాని నాగన్న గౌడ్ అన్నారు. బుధవారం హుజూర్ నగర్ ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో రైస్ మిల్ డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీజీ 155 వ జయంతి వేడుకలలో నాగన్న గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ అనుసరించిన తీరును కొనియాడారు. భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా గాంధీజీ నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమం లో ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య గౌడ్,జిల్లా సహాయ కార్యదర్శి చింతకాయల రాము, రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య, కాకిలేటి సుబ్బారావు, ఆకం కోటేశ్వరరావు,గడ్డం నాగరాజు సోమగాని బాలకృష్ణ. చల్లా శ్రీను. పగిడి లింగయ్య సీతారాములు లక్ష్మీ నారాయణ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## పి ఆర్ టి యు నేరేడుచర్ల మండల శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు.

నేరేడు చర్ల అక్టోబర్ 2 (నిజం చెపుతాం న్యూస్):



నేరేడుచర్ల పి.ఆర్.టి యు.మండల శాఖ అధ్యక్షులు యడవెల్లి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన నేరేడుచర్ల మున్సిపాలిటీలోని ప్రాథమిక పాఠశాల నేరేడుచర్ల లో గల గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ జిహెచ్ఎం బట్టు మధు జడ్పీహెచ్ఎస్ దాచారం జిహెచ్ఎం మాలోత్ బాలు అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ శాంతియుత మార్గంలో మన దేశానికి స్వాతంత్రం తెచ్చిన వ్యక్తులలో గాంధీ గొప్ప వారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు మాజీ ప్రధాన కార్యదర్శి రమావత్ దీప్లా నాయక్ పి .ఆర్ .టి .యు. సీనియర్ నాయకులు చందమల్ల వెంకన్న ఎస్ కే యూసుఫ్ మూలగుండ్ల వెంకటరెడ్డి ఎం సత్యనారాయణ రిటైర్డ్ టీచర్ నాయకులు గుండ్రెడ్డి సైదిరెడ్డి జిలకర రామస్వామి స్థానిక నాయకులు ధనుంజయ నాయుడు రాపోల్ నవీన్ చిత్రం విశ్వనాథ్ చిలక రా శ్రీను కర్రీ సూర్యనారాయణ రెడ్డి ఉప్పాల లక్ష్మారెడ్డి మొదలగు వారు జయంతి వేడుకల్లో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలు



పార్వతీపురం అక్టోబరు 2(నిజం చెపుతాం ప్రతినిధి) : కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలో 155 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీని స్మరించుకుంటూ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అక్టోబరు 2, 1869 తేదీన జన్మించి జనవరి 30, 1948 తేదీన మరణించారు. ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు అని,ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు. సత్యము, అహింస గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు. కొల్లాయి కట్టి, కర్రచేతబట్టి, నూలు వడికి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటి చెప్పారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో చేయు లేదా చావు అన్న గాంధీజీ నినాదం యావత్ భారతదేశం మొత్తం కూడా ఉవ్వెత్తున ఉద్యమాన్ని తీసుకొని వచ్చిందన్నారు. శాంతితో ఏమైనా సాధించగలమని చాటి చెప్పిన వ్యక్తి గాంధీజీ అని అన్నారు. కావున విద్యార్థులు గాంధీజీ ఉధ్యమస్ఫూర్తితో ముందుకు నడవాలని నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారులు మరియు సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేతకు చేయూత నిద్దాం -ఎమ్మెల్యే నల్లమిల్లి



తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)అక్టోబర్ 2..నిజం చెపుతాం న్యూస్..

మహాత్మా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా అనపర్తిలో జరిగిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా చేనేత వస్త్రాల స్టాల్ ను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన చేనేత వస్త్రాలను కొనుగోలు చేసారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... చేనేత వ్యవస్థ అనేది అనాది కాలం నుండి మన దేశంలో ఉన్న గొప్ప నైపుణ్యంతో కూడిన ప్రక్రియ అని అన్నారు. చేనేతకు ప్రతి ఒక్కరూ మద్దతునివ్వాలన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆరికరేవులలో ఘనంగా గాంధీ జయంతి



తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు)అక్టోబర్ 2..నిజం చెపుతాం న్యూస్..

బిక్కవోలుమండలం ఆరికరేవుల గ్రామంలో గాంధీజయంతి కార్యక్రమం కూటమి నేతల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి సర్పంచ్ రెడ్డి నాగవేణికుమారి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అలాగే టీడీపీ సీనియర్ నాయకుడు రెడ్డి శ్రీనివాసరావు,బిక్కవోలు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఇందలవీరబాబు, టీడీపీ నాయకులు వినాయకరావు, స్వామి నాయుడు గాంధీజీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు... స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో దేశ ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఘనత గాంధీజీది అని కొనియాడారు. సమాజాభివృద్ధికి అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది,అంగన్వాడి సిబ్బంది, ప్రాధమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు సత్కారం



తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు)అక్టోబర్ 2..నిజం చెపుతాం న్యూస్..

బిక్కవోలు మండలం మెల్లూరులో గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ టీడీపీ అధ్యక్షుడు చవ్వాకుల చిన అచ్యుతరామయ్య ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులను సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గాంధీజీ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కూటమి నేతలు గంగుమళ్ళ శ్రీనివాస్,దూళ్ల నాగబాబు, సెక్రటరీ సీతాపతి తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ సేవల ను మెచ్చి సన్మానించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం అక్టోబరు 2,(నిజం చెపుతాం ప్రతినిధి) : గాంధీ జయంతి సందర్భంగా పార్వతీపురం నియోజకవర్గ శాసన సభ్యులు బోనెల విజయ్ చంద్ర పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న వృద్ధమిత్ర కోఆర్డీనేటర్ కే. కృష్ణమూర్తి ( హెచ్ సి 1273) ని గత పదేళ్లుగా ఆయన పేద ప్రజలకు, వృద్దులకు, దివ్యాంగులకు, వితంతువులకు, విద్యార్థులకు అందిస్తున్న సేవలకు మెచ్చి దుశ్శాలువ కప్పి సన్మానించారు. మీ సేవలు అమూల్యమైనవి అభినందించి కొనియాడారు. టిడిపి నాయకులు బార్నాల సీతారాం , బెలగాం జయబాబు, కోరాడ నారాయణ రావు , వై నిర్మల కుమారి, గుంట్రెడ్డి రవి, బీజేపీ, జనసేన నాయుకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత - మన ఊరు బాగుకు మనమే ముందుకు రావాలి

నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, అక్టోబర్ 02 : మన ఊరు బాగు చేసుకోవడానికి మనమే ముందుకు రావాలని, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పాడేరు మండలం వంజంగి గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు దేశంలో 750 గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించడం జరుగుతోందని, అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆరు గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

## సానిగూడెం పంచాయతీలో ముగిసిన స్వచ్ఛత సేవ కార్యక్రమాలు



ఏలూరు సెప్టెంబర్ 2 (నిజం పత్రిక ప్రతినిధి) దెందులూరు నియోజకవర్గం దెందులూరు మండలం సానిగూడెం గ్రామంలో మహాత్మా గాంధీ 155 వ జయంతిని పురస్కరించుకొనిగ్రామములో పలు కార్యక్రమములు నిర్వహించడం జరిగినది. అందులో ముందుగా సంపద కేంద్రాన్ని శుభ్రపరచి రీ ఓపెన్ చేశారు. గ్రామములో పనిచేసె క్లాప్ మిత్ర, క్లాప్ మిత్ర షెడ్ గా ఉన్న వారికి సెఫ్టీ కిట్స్ పంపిణీ చేశారు. వారితో కలిసి గ్రామ సర్పంచ్ విష్ణు, మాజీ సర్పంచ్ యలమర్తి శ్రీనుబాబు, కార్యదర్శి రవికిషోర్, గ్రామములోని కూటమి నాయకులు,మద్దా రమణ, తోట ఆంజనేయులు, అమర్తల ఆంజనేయులు ,సచివాలయం సిబ్బంది గ్రామప్రజలు అందరు కూడా విత్ క్లాప్ మిత్రలతో తేనీరు సేవించారు తధుపరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గాంధీ గారి జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలతో అలంకరించి ఘనముగా నివాళులు అర్పించారు

## బాపు మాట..బంగారు బాట



-సానిగూడెం సర్పంచ్ విష్ణు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రావు

ఏలూరు అక్టోబర్ 2( నిజం పత్రిక ప్రతినిధి) : కుల మత వర్గ ప్రాంతాలకు అతీతంగా ప్రజలంతా కలిసి మెలసి దేశ ప్రగతికి బాటిల్ వేయాలని, సానిగూడెం మాజీ సర్పంచ్ ఎలమర్తి శ్రీనివాసరావు అన్నారు. మహాత్మా గాంధీ 155 వ జయంతిని పురస్కరించుకొని ఆయన గ్రామపంచాయతీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత్వమే మహోన్నతమన్న గాంధీజీ మాటలు ఆచరణలోకి వస్తే నేడు సమాజం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. తోటి వారికి ఉపయోగపడే పనులు చేస్తుంటే చాలు బాపు మాటలు ఆచరణలోకి తెచ్చినట్లేనన్నారు. గ్రామ సర్పంచ్ విష్ణు మాట్లాడుతూ అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీజీ మాట ఆయన చూపిన బాట నేటి యువతకు దిక్సూచి అన్నారు. ఎన్నో కష్టాలు అవమానాలు ఎదుర్కొని బాపు బాటలో నడిచి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహానుభావుల స్మరణ మనందరి బాధ్యత అన్నారు.. 2025-26 సంవత్సరానికి గాను ప్రారంభ గ్రామ సభ నిర్వహించి, అందులో పనుల గుర్తింపు కార్యక్రమం, మరియు సెప్టెంబర్ నెల 17 నుండి అక్టోబర్ 1 వ తేదీ వరకు జరిగిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమల యొక్క ముగింపు గ్రామ సభ, స్వచ్ఛ భారత్ దీవాస్ కార్యక్రమం ప్రారంబించి 10 సంవత్సరాలు పూర్తైన సందర్భముగా భారత్ దీవాస్ మొదలైన కార్యక్రమలు నిర్వహించడం జరిగినది.

## ఇకనుండి ప్రతి శుక్రవారం శ్రమదానం



- జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, (అక్టోబర్ 02) : ఇకనుండి ప్రతి శుక్రవారం శ్రమదానం చేయాలని, తద్వారా కార్యాలయాలు కార్యాలయాల పరిసరాలు పరిశుభ్రం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్వచ్ఛత హై సేవ ముగింపు కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో వెనుక వైపు ఉన్న పొదలను, తుప్పలను, ప్లాస్టిక్ వ్యర్థాలను కలెక్టర్ స్వయంగా తొలగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇకనుండి ప్రతి శుక్రవారం రెండు గంటల పాటు శ్రమదానం చేయాలని, కార్యాలయాల లోపల బయట పరిసరాలను పరిశుభ్రం చేయాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్ కాంపౌండ్ వాల్ పరిశీలించి కలెక్టరేట్కు వచ్చిన సందర్శకుల వాహనాల పార్కింగ్కు అనువైన స్థలాన్ని పరిశీలించారు. అదేవిధంగా కలెక్టరేట్ రహదారిని పరిశీలించి త్వరలో సిసి రోడ్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ్, డిఆర్ఓ బి పద్మావతి, ఏఓ, డి పి ఆర్ ఓ గోవిందరాజులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సత్యం, అహింస అస్త్రాలుగా స్వాతంత్ర ఉద్యమం చేసిన మహనీయుడు జాతిపిత



జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్

నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, (అక్టోబర్ 02: ) సత్యం, అహింస అస్త్రాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ కొనియాడారు. బుధవారం స్వాతంత్ర జాతిపిత మహాత్మాగాంధీ, దేశ రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతిలను పురస్కరించుకుని కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు జిల్లా కలెక్టర్ పూలమాలువేసి, పుష్పాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీజీ ఎన్నో పోరాటాలు సాగించారని, ప్రధానంగా సత్యం, అహింస అస్త్రాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో ప్రముఖ పాత్ర వహించారని కొనియాడారు. మహాత్మా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ప్రతి పౌరుడు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా జిల్లా వాసులకు పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో డి ఆర్ ఓ బి పద్మావతి, ఎఓ, కలెక్టరేట్లోని వివిధ విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్మోబిరక్షతిబిరక్షితః



సనాతన ధర్మ పరిరక్షణకు ఐక్యంగా కదులుదాం....

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజవర్గం న్యూస్ (అక్టోబర్ 2 ):లి వివరాల్లోకి వెళితే జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా!! వంపూరు. గంగులయ్య పిలుపు మేరకు, పాడేరు మండల అధ్యక్షులు నందోలి. మురళీకృష్ణ, మరియు అధికార ప్రతినిధి శ్రీమతి దివ్యలత ఆధ్వర్యంలో ఘనంగా దీపారాధన కార్యక్రమం చేపట్టడం జరిగింది.. జనసేన పార్టీ అధ్యక్షులు,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా పాత పాడేరు గ్రామం శ్రీ ఉమా నీలకంటేశ్వర స్వామి,వేంకటేశ్వర స్వామి వారి ఆలయం (శివాలయం క్షేత్రంలో) దీపారాధన కార్యక్రమం చేపట్టిన పాడేరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు వీరమహిళలుబి తిరుమల శ్రీ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పవిత్ర ప్రసాదం లడ్డు తయారీలో కల్తీ చేసిన నెయ్యి వినియోగం ప్రపంచ భక్త జనకోటి మనోభావాలను దెబ్బ తీసింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ చేపట్టిన 11 రోజుల ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా పాడేరు నియోజకవర్గం జనసేన నాయకులతో కలిసి ,పాత పాడేరు గ్రామం శ్రీ ఉమా నేలకంటేశ్వర ,వేంకటేశ్వర స్వామి వారి ఆలయం (శివాలయం క్షేత్రం) నందు ప్రత్యేక పూజలు నిర్వహించి దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన, పార్టీ పాడేరు మండల ఉపాధ్యక్షులు సీసాల.భూపాల్ ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ.హెచ్.అనిల్ కుమార్ పాడేరు మండల నాయకులు మాదేల.నాగేశ్వర రావు, సుర్ల.సుమన్, ముదిలి.సుబ్బారావు, కుంచే.దేవేంద్రప్రసాద్ , వీరామహిళ నాయకురాలు బొనుకుల.దుర్గలత , కార్యకర్తలు, జన సైనికులు, వీర మహిళలు, శ్రేణులు, మండల, గ్రామ స్థాయి నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.బి

## ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకి సంభందించిన ఎక్సైజ్ లైసెన్సింగ్ వివరాలు తెలిపిన సూపరింటెండెంట్ లావణ్య

నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా)అక్టోబర్ 2: ఉమ్మడి తూర్పు గోదావరికి సంబందించిన లైసెన్స్ వివరాలను జిల్లా సూపరింటెండెంట్ సి.హెచ్ లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె వివరించిన ప్రకటన వివరాలు ప్రకారం లైసెన్సింగ్ అథారిటీ తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ (షాప్ ద్వారా విక్రయానికి లైసెన్స్ మంజూరు మరియు లైసెన్స్ షరతులు) నియమాలు, 2024 సంచికలోని రూల్ 5 కింద లభించిన అధికారాలను అమలు చేస్తూ 09.10.2024న సాయంత్రం 5:00 గంటలలోపు లేదా రిజిస్ట్రేషన్ కోసం ఆన్‌లైన్‌లో నమోదు/దరఖాస్తు దాఖలు చేయడానికి లేదా లైసెన్స్ వ్యవధి కోసం లైసెన్స్ మంజూరు కోసం పరిశీలన కోసం రిజిస్ట్రేషన్/సమర్పణ కోసం ఆఫ్‌లైన్‌లో నమోదు చేసుకునే పబ్లిక్ మరియు ఉద్దేశించిన దరఖాస్తుదారుల సమాచారం కోసం క్రింది నోటిఫికేషన్ 09.10.2024న సాయంత్రం 5:00 గంటలకు లేదా అంతకు ముందు లాటరీ డ్రా ద్వారా ఎంపిక చేయనున్నట్లు జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ అధికారి సిహెచ్ లావణ్య మంగళవారం తెలిపారు. జిల్లాలో దరఖాస్తుల నమోదు మరియు సమర్పణ కోసం ఈ దిగువ పేర్కొన్న కార్యాలయాల్లో దరఖాస్తులు అందచెయ్యలని కోరడం జరిగిందన్నారు. ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్, రాజమహేంద్రవరం నార్త్ ..చిరునామా: గోదావరి రైల్వే స్టేషన్ దగ్గర, %చీ+ూ% హెూమ్ బ్యాక్‌సైడ్, పుష్కరఘాట్..తూర్పుగోదావరి జిల్లాలో దుకాణాలు సంబందించిన వివరాలు ప్రకటన లో తెలిపారు...

## ఆందోళన వద్దు...అప్రమత్తంగా ఉండాలి.



ఆర్.డి. ఓ సుధా సాగర్...

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (మండపేట)అక్టోబర్ 2..నిజం చెపుతాం న్యూస్..

చిరుత పులి సంచారం పై ప్రజలు ఆందోళన చెందవద్దని రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ అధికారి సుధా సాగర్ పేర్కొన్నారు. మండపేట తహసిల్దార్ కార్యాలయం లో బుదవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అటవీ శాఖ అధికారి ఎం.వి.ప్రసాద రావు, మండపేట టౌన్ ఎస్ ఐ హరి కోటి శాస్త్రి తో కలిసి మాట్లాడారు. ప్రజలు అప్రమత్తం గా వుండాలని విజ్ఞప్తి చేశారు. వదంతులు నమ్మొద్దని స్పష్టం చేశారు. కడియం నర్సరీలు నుండి ఇటు మండపేట మండలం లేదా ఆలమూరు మండలం లో సంచరించే అవకాశాలు ఉన్నాయన్న హెచ్చరిక ల నేపథ్యం లో ఇక్కడ ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. చీకటి సమయాల్లో బయట తిరగవద్దని ఇళ్లలోని ఉండాలని పేర్కొన్నారు. ఇంటి బయట లేదా పశువుల కొట్టాల వద్ద పడుకోవద్దని విజ్ఞప్తి చేశారు. చిరుత పులి సంచరించే ప్రాంతాలకు సమీపంలో వెళ్ళద్దన్నారు. వ్యవసాయ కార్యకలాపాలు లేదా ఏదైనా ఇతర కార్యకలాపాల సమయంలో కలిసి కట్టు గా ఎక్కువ మంది వుండేలా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. వ్యవసాయ క్షేత్రాల్లో కూర్చున్నప్పుడు లేదా వంగి ఉన్నప్పుడు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. పొలాల్లోకి ప్రవేశించే మందు కొంత పెద్ద శబ్దం చేయాలని పేర్కొన్నారు. చిరుత పులి సంచరించే ప్రాంతాల్లో పశువులను బహిరంగ ప్రదేశాల్లో ఉంచవద్దని పేర్కొన్నారు. చిరుత పులి చంపిన పశువులను తాకవద్దన్నారు. వాటి దగ్గరగా ఉండకండి అని పేర్కొన్నారు. చిరుత గురించి తప్పుడు, నకిలీ వార్తలను ప్రసారం చేయవద్దని హెచ్చరించారు. అది సమాజంలో భయాందోళన సృష్టిస్తుందని పేర్కొన్నారు. చిన్నపిల్లలను ఒంటరిగా బయటకు ఆటలకు బహిరంగ ప్రదేశాలకు పంపవద్దని పేర్కొన్నారు. చిరుత పులి సమాచారాన్ని అటవీశాఖ నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలను అప్రమత్తంగా ఉంచుతుందని పేర్కొన్నారు. సంచారం పై ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు . అధికారులు ఇచ్చిన సూచనలను అనుసరించాలని కోరారు. ఎక్కడైనా జాడ తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 18004255909, 9849156162, 9705909066 లకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశం లో తహసిల్దార్ తేజేశ్వరరావు, అర్ ఐ కంఠంశెట్టి గౌరీ దేవి, డి టి మెహర్ బాబా సిబ్బంది పాల్గొన్నారు.

## రూ. 40 కోట్లతో నిర్మించిన ఈఎమ్ఆర్ పాఠశాలలను ఉత్సవ విధానంలో ప్రారంభించిన ప్రధానమంత్రి

నిజం న్యూస్ పాడేరు, (అక్టోబర్ 02: ) 40 కోట్ల రూపాయలతో నిర్మించిన రెండు ఏకలవ్య రెసిడెన్షియల్ మోడల్ పాఠశాలలను దేశ ప్రధాని జార?ండ్ రాష్ట్రంలో రాంచీ నుండి గిరిజన విద్యార్థులకోసం వర్చువల్ పద్ధతిలో బుధవారం మధ్యాహ్నం రెండుగంటలకు ప్రారంభించారు. అదే సమయంలో పెదబయలు మండల కేంద్రం సీతగుంట పంచాయతీలో బుధవారం లకేపుట్టు గ్రామంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ జె.సుభద్ర, జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ, గిరిజనులకు నాణ్యమైన విద్యను అందించటానికి ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా కేంద్ర ప్రభుత్వం గిరిజన బాలబాలికల కోసం గురుకులలతో పాటు ఏకలవ్య మోడల్ పాఠశాలలు కూడా ప్రారంభించిందని, పాడేరు డివిజన్లోని 11 మండలాల్లో కూడా మోడల్ స్కూల్స్ ప్రవేశ పెట్టి దేశ సంపద ను సృష్టిస్తున్నారాన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



అక్టోబర్ 2, (నిజం చెపుతాం)తంగళ్లపల్లిలో తంగళ్ళపల్లి మండల కేంద్రం లోని గాంధీ జయంతి పురస్కరించుకోని, విగ్రహానికి పులా మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు, ఈ కార్యక్రమంలో భాగంగా ప్రవీణ్ జె టోనీ, నెరల్లా నరసింగం, లింగాల భూపతి, పెద్దూరి తిరుపతి, కరుణాకర్, ప్రశాంత్ ,ముక్క వాసు, ఎండి హమీద్, ప్రశాంత్, శ్రీకాంత్, ఇక్కి, విజయ్, యోగి, బాలు పాల్గొన్నారు.

### ముస్తాబాద్ లో

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు, మాజీ జెడ్పిటిసి గుండం నర్సయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ తలారి నర్సింలు, వెల్ముల రాంరెడ్డి, శివ కేశవ, ఆలయ కమిటీ చైర్మన్ ఎల్సాని దేవయ్య, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పండుగలకు అన్ని ఏర్పాట్లు ఘనంగా చేయాలి

### - మూడు మండలాల స్థాయి సమీక్ష సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 02(నిజం చెపుతాం)బతుకమ్మ, దసరా, దీపావళి పండుగలకు అన్ని ఏర్పాట్లు ఘనంగా చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. బుధవారం ఎల్లారెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జి డిపిఓ శేషాద్రి, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, ముస్తాబాద్ మండలాలకు చెందిన ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ప్రత్యేక అధికారులు, పంచాయతీ సెక్రెటరీలతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లోని ప్రతి గ్రామం వారిగా పారిశుధ్య పనులు, ఇంటి పన్ను వసూలు ఇతర అంశాలపై పంచాయతీ సెక్రెటరీ, ప్రత్యేక అధికారి, ఇతర అధికారులతోకలెక్టర్ చర్చించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, బతుకమ్మ దసరా దీపావళి పండుగల సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉన్న స్పెషల్ ఆఫీసర్లు, ఇన్చార్జిలు ఏమైనా సమస్యలు ఉంటే నేటి నుంచే వాటిని పరిష్కరిస్తూ పండగ నాటికి సరియైన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఆయా వేడుకల కోసంగ్రామాల్లో ప్రధాన కూడళ్లను సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. రోజూ గ్రామాల్లో శానిటేషన్ పనులు నిర్వహించాలని, పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని, సీసీ రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా ఉండేలా చూడాలని పేర్కొన్నారు. వీధిలైట్లు వెలిగేలా చూడాలని పేర్కొన్నారు..గ్రామాల్లో రోడ్డు కు ఇరువైపులా పిచ్చిమొక్కలను తొలగించాలని సూచించారు. ఆయా గ్రామాల్లో ఇంటి పన్ను క్రమం తప్పకుండా వసూలు చేయాలని పేర్కొన్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి..ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, ముస్తాబాద్ మండలాల్లో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు ఎన్ని వచ్చాయి? ఇప్పటివరకు ఎన్ని పరిష్కరించారు? ఆయా మండలాల తహసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం 5,017 దరఖాస్తులు రాగా, ఇప్పటిదాకా 857 పరిష్కరించామని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రానున్న నెల రోజుల్లో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో ఎంపీడీవోలు సత్తయ్య, రాజేందర్, రఘురాం, తహసిల్దార్లు రాంచంద్రం, సురేష్, మారుతి రెడ్డి, ఎంపీఓ లు రాజు, బీరయ్య, వాజిద్, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సతీమణి లావణ్య



వేములవాడ,అక్టోబర్ 2, (నిజం చెపుతాం) వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ సతీమణి లావణ్య కుటుంబ సభ్యులతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద పండితులు ఆశీర్వచన మండపంలో స్వామివారి తీర్థప్రసాదాలను ఆశీర్వచనాన్ని అందజేశారు. వారి వెంట ఆలయ అధికారులు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మహాలయ అమావాస్య సందర్భంగా 400 మంది అన్నార్తులకు, పేదలకు అన్నదానం

### - మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వేములవాడ,అక్టోబర్ 2,(నిజం చెపుతాం)దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1256 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున మహాలయ అమావాస్య సందర్భంగా రాజన్న ఆలయం వద్ద మరియూ బుడగ జంగాల.కాలనీలో ఉన్న పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా పంపరి కవిత, గట్టెపల్లి సంపత్ కుమార్ నిర్మలాదేవి దంపతులు, కొరుట్ల రాధ, చీకోటి కృష్ణ లావణ్య దంపతులు, నడిగట్ల భిక్షపతి దంపతులు, నాగుల యాదగిరి జనాబాయి దంపతులు, నూజిలాండ్ నుండి దొంతుల లవణ్ కుమార్ దంపతులు, కొమ్మిటి బాల్ రెడ్డి బాలలక్ష్మి దంపతులు, బాలుసాని తిరుపతి గౌడ్ వినోద దంపతులు, గుప్తదాతలు, పాత రాదాకిషన్ పావని దంపతులు, చొక్కాల మధు మమత దంపతులు, తమిశెట్టి శ్రీనివాస్ , నక్క భూమేష్ కుటుంబ సభ్యులు, సంటి మహేష్ దంపతులు, రాంపల్లి నర్సయ్య శర్మ ప్రసూన రాణి దంపతులు, చర్లపల్లి పురుషోత్తం శర్మ విజయ దంపతులు, మామి%శీ%డ్ల బాలరాజు దంపతులు, శ్రీమతి. దేశాయిపల్లి లక్ష్మి గారు, బోనాల చంద్రశేఖర్ దంపతులు, బోనాల శివకుమార్ దంపతులు, నెరేళ్ల రాధ కిష్టయ్య గౌడ్ దంపతులు, ద్వారక శ్రీదేవి శేఖర్ దంపతులు, %ఖూూ% నుండి గుమ్మడి భరత్ సుష్మ దంపతులు, చర్లపల్లి అశోక్ శర్మ శ్రీలత దంపతులు, గౌనె బాల్ రెడ్డి అంజలి దంపతులు, ఎడ్ల ప్రభాకర్ వనిత దంపతులు, తోట దేవరాజు బాలప్రభ దంపతులు, పబ్బ కిరణ్ దీపసువత్సల దేవి దంపతులు, నాగి ప్రవీణ్ కుమార్ కావ్య దంపతులు, కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి మమత దంపతులు, కె.రాజశేఖర్ దంపతులు, వెంకటెట్టి గంగాధర్ ఆశ దంపతులు, బాలుసాని మల్లేశం గౌడ్ శైలజ దంపతులు, తడగొప్పుల లహరి రవీందర్ దంపతులు, పెద్దిరాజు వేణుమాధవ్ రాజు సంధ్య దంపతులు, మద్దూరి వత్సల దేవి దంపతులు, జంగిలి రాజు మాలతి దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వర రావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని, ట్రస్టు ఫోన్ నం. 9246939388 నంబరు ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు.అన్నదాన



కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, పొలాస రాజేందర్, పాత సంతోష్,చల్లా సత్తయ్య, ప్రతాప నటరాజు, గొండ ప్రసాద్, పసుల శ్రీనివాస్, నక్క వేణు, ద్వారక శేఖర్, పిట్టల రాజు, కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్ లో యువత ముందుండాలి

### - జిల్లా స్వచ్ఛ భారత్ అధికారి సురేష్ వెల్లడి:
### - మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కు సన్మానం:



ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 2 (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్తయ్య ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. సందర్భంగా గ్రామ సభలో జిల్లా స్వచ్ఛ భారత్ అధికారి సురేష్ మాట్లాడుతూ యువత గ్రామంలోని శుభ్రతకు సహకరించాలన్నారు, జిల్లాలో నారాయణపూర్ గ్రామం ఇంకా మద్యపాన నిషేధిత గ్రామంగా ఉండడం సంతోషకరమని, యువత ముందుకు వస్తే మిగిలి పోయిన మరుగు దొడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణాలకు సహకరిస్తానని, అంతే కాకుండా యువత ముందుకు వస్తే అభివృద్ధి పనులకు కూడా స్వచ్ఛ భారతిలో నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. అనంతరం నారాయణపూర్ గ్రామానికి చెందిన షేక్ సబేర బేగం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా నియామక మైనందుకు శాలువాలతో గ్రామస్తులు, అధికారులు సన్మానించారు అనంతరం గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ తాసిల్దార్ బురుక గోపాల్, గ్రామ పంచాయతీ కార్యదర్శి జాఫర్, మాజీ సర్పంచులు దొమ్మాటి నర్సయ్య, నిమ్మ లక్ష్మీ నారాయణ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మహేందర్, నాయకులు మల్లారెడ్డి, మంతుర్తి శ్రీనివాస్, దొమ్మాటి రాజు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



వేములవాడ, అక్టోబర్ 02(నిజం చెపుతాం) వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ పట్టంలో విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టిపెట్టి క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేయాలని,పట్టణ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. స్థానికంగా ఉండే శాంతి భద్రతల సమస్యలు, రౌడీ షీటర్లు మరియు హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు.పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్షించి వాటికి గల కారణాలు అడిగి తెలుసుకొని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు.స్టేషన్ నందు పని చేస్తున్న సిబ్బందిని నామినల్ రోల్ ఆధారంగా సిబ్బంది ఏయే ఏయే విధులు నిర్వర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.ఎస్పీ వెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ వీరప్రసాద్, ఎస్.ఐ అంజయ్య ఉన్నారు.

## పుట్టిన రోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో పండ్లు స్వీట్లు పంపిణీ



తంగళ్లపల్లి, అక్టోబర్ 2, (నిజం చెపుతాం) వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామానికి చెందిన దొబ్బల యశస్విని - శ్రీనివాస్ దంపతులు అక్టోబర్ 2వ తేదీ బుధవారం తమ కుమారుడి జన్మదినాన్ని పురస్కరించుకుని తమ కుటుంబ సభ్యులతో కలిసి తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని వృద్ధాశ్రమంలో సుమారుగా 25 మంది వృద్ధులకు పండ్లు, స్వీట్లు, నీళ్ల తాగే గ్లాసులు, స్పూన్ లు, కప్పులు పంపిణీ చేసి వారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పుట్టిన రోజు సందర్భంగా వృధా ఖర్చులు చేయకుండా ఇలా సేవా కార్యక్రమాలు చేయడం సంతృప్తిగా ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది, తధితరులు పాల్గొన్నారు.

## వేములవాడ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

### - పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చిప్ప యాదగిరి





వేములవాడ,అక్టోబర్ 2,(నిజం చెపుతాం) వేములవాడ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో మంగళవారం రోజున ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు జరిగాయి. పిల్లలు బతుకమ్మలతో కోలాటాలు ఆడుకుంటూ బతుకమ్మ వేడుకలను సంబరంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చిప్ప యాదగిరి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎన్ జయంత్, బి కృష్ణ, బాలరాజు, హరికృష్ణ, రవీంద్రరావు, సత్యనారాయణ, స్వాతి, సరళ,మాధవి,రాధిక, అరుంధతి,సరిత, సవిత, సుష్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చిప్ప యాదగిరి మాట్లాడుతూ ముందస్తుగా పిల్లల తల్లిదండ్రులందరికీ అలాగే తెలంగాణ ఆడపడుచులందరికీ బతుకమ్మ ,దసరా పండుగ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి నిప్పు పెట్టడాన్ని ఖండిస్తున్నాం



### - కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్

ముస్తాబాద్, అక్టోబర్ 02(నిజం చెపుతాం )ముస్తాబాద్ బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో బుధవారం రోజున కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి గార్లు విలేకరుల సమావేశం నిర్వహించారు. మంగళవారం రోజున సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం చౌటుపల్లిలో దుండగులు తెలంగాణ తల్లి విగ్రహానికి నిప్పు అంటించడాన్ని తీవ్రంగా ఖండించారు.ప్రభుత్వం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రామా చేస్తూ ఎలాంటి నోటీసులు లేకుండా ప్రజల ఇండ్లను కూలగొడుతూ పేదలను, మధ్య తరగతి ప్రజలను రోడ్లపై పడేస్తున్న తరుణంలో మూసి పరివాహక ప్రాంత ప్రజల దగ్గరికి కేటీఆర్ గారు వెళుతుంటే కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పార్టీలోని కార్యకర్తలమంతా కేసిఆర్ గారి సారథ్యంలో ఆనాడు ఉద్యమంలో లాఠీలకు, తూటాలకు కూడా బయపడకుండా పనిజేసినమని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇలాంటి చిల్లర చేష్టలు చేస్తూ.. అడ్డుకోవడాలు, దాడులు చేయడాలు చేస్తే రానున్న రోజులలో ఉద్యమకారులు ఎవరు కూడా ఊరుకుండే పరిస్థితి ఉండదని మీ చర్యలకు, ప్రతి చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని కాంగ్రెస్ నాయకత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచం నర్సింలు, కోడె శ్రీనివాస్, జహంగీర్, మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు కేటీఆర్ సేన మండల అధ్యక్షులు వంగూరి దిలీప్, కేటీఆర్ సేన కేటీఆర్ సేన ఉపాధ్యక్షులు కరెడ్ల మల్లారెడ్డి, పుల్లూరి శ్రీనివాస్ నరేంద్ర చారి, మధు, భరత్, సతీష్, మనీష్, నవీన్, నజీర్, నరేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణంలో ఘనంగా గాంధీజయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

### - పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ,అక్టోబర్ 2,(నిజం చెపుతాం) వేములవాడ పట్టణంలోని గాంధీనగర్, వేములవాడ పట్టణ మున్సిపల్ ఆవరణలో గాంధీజయంతి, శాస్త్రి నగర్ లో లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకల్లో పాల్గొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకల్లో పాల్గొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్. వారి వెంట మునిసిపల్ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఆయుధాలతో సాధించలేనిది అహింసతో సాధించిన గాంధీ మార్గం అన్నివేళలా ఆచరణీయం

### -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




వనపర్తి జిల్లా బ్యూరో అక్టోబర్ 2 (నిజం చెపుతాం)గాంధీ కలలు కన్న స్వచ్ఛ భారత్ ను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. భారత దేశ స్వతంత్ర పోరాట సమయంలో ఆధునిక మారణాయుధాలు కలిగిన బ్రిటిష్ వారితో ఎదురు వెళ్లి అదే ఆయుధాలతో పోరాటం చేయడం వల్ల ఫలితం ఉండదని గ్రహించిన గాంధీ అహింసా వాదంతో తిరుగులేని ఆయుధాన్ని బ్రిటిష్ వారిపై ప్రయోగించి,వారు ఏర్పాటు చేసిన సమావేశాలలో పాల్గొంటూ చాలా చాకచక్యంగా స్వాతంత్రాన్ని సంపాదించారని ఆ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ పొందాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు.వనపర్తి జిల్లా కార్యాలయాల సమీకృత భవన ప్రాంగణంలో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో సమాజం ఆర్థికంగా, వ్యవసాయకంగా, విద్య, వైద్య రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆశించిన గాంధీజి కన్న కలలు సహకారం అవుతున్నాయని ఆయన అన్నారు .ప్రశ్నించడానికి భయపడే ఆనాటి సమాజంలో అందరినీ ఒక తాటిపైకి తీసుకొచ్చి శాంతియుతంగా అహింసా మార్గంలో నడిపించి బ్రిటీష్ వారిలో వణుకు పుట్టించిన గాంధీ ఆలోచన విధానం నేటికీ విశేషంగానే చెప్పబడుతుందని ఆయన అన్నారు. అనంతరం డాక్టర్ కే.వి.ఆర్ వీరయ్య మహాత్మ గాంధీ పై రచించిన ఆత్మకథ లేక సత్యశోధన పుస్తకాన్ని ఆవిష్కరించారు.పుస్తక రచయిత కమటం వీరయ్యను శాలువా తో సత్కరించారు.అదనపు కలక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా అధికారులు, తదితరులు ప్రసంగించారు ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ సిబ్బంది బాపూజికి నివాళులర్పించారు.

## గ్రామ సమస్యలపై గ్రామపంచాయతీ సెక్రటరీకి వినతి పత్రం

(నిజం చెపుతాం)లిగోపాల్పేట్ మండల్ రిపోర్టర్ అక్టోబర్ 2గోపాల్ పేట్ మండల కేంద్రంలో వీధిలైట్ల, మురికి కాలువల అపరిశుభ్రత సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతి సెక్రటరీ బాలరాజు కి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపాల్ పేట్ గ్రామ పరిధిలోని ఈదమ్మా గడ్డ రోడ్డుకి,వీధి దీపాలు లేక గత కొన్ని రోజులు నుండి ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు అలాగే మురికి కాల్వలో(మొర్రిలు) చెత్త చెదారం నిల్వ ఉండి ఈగలు దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి దానివల్ల గ్రామస్తులు మలేరియా, డెంగ్యూ,టైఫాయిడ్,విష జ్వరాలు అనారోగ్యాల పాలవుతున్నారు, కావున అధికారులు స్పందించి వెంటనే గ్రామ వీధిలైట్ల పరిష్కారాన్ని ఎలాంటి చర్యలు లేకుండా చేపట్టాలని కోరారు.వారితోపాటు వెంకటేష్,నరేష్,రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



రామగుండం అక్టోబర్ 2, (నిజం చెపుతాం) పెద్దపల్లి జిల్లా:రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం మహాత్మా గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్,నగర మేయర్ బంగి అనిల్ కుమార్ పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం,ఉత్తమ సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులకు స్వచ్ఛతా హీ సేవా - 2024 కార్యక్రమ%శీ%లో..భాగంగా పూల మాల వేసి,శాలువా కప్పి , ప్రశంశా పత్రం ఇచ్చి సత్కరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ముస్తాఫా,ధాతు శ్రీనివాస్,కన్నూరి సతీష్,కొమ్ము వేణు, నాయకులు పాతపెల్లి ఎల్లయ్య,కల్వల సంజీవ్,సలీం పలువురు నాయకులు,నగర పాలక సంస్థ ఎస్ ఇ శివానంద్,ఇ ఇ రామన్,సెక్రెటరీ రాజు, సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్,ఆర్ ఐ లు శంకర్ రావు, కరుణాకర్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో.. మేయర్ బంగి అనిల్ కుమార్, అధ్యక్షతన మున్సిపల్ అధికారులతో రివ్యూ మీటింగ్ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాష్ట్ర హాజరై మున్సిపల్ పోలీస్ అధికారులు, సిబ్బందితో, మాట్లాడుతూ..బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించాలని,అందుకు తగిన ఏర్పాట్లు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్,కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు,నాయకులు పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పోలీస్ సిబ్బందితో..ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితురాలి భర్త అంతక్రియలో పాల్గొన్న స్నేహితులు



చెన్నారావు పేట్ రిపోర్టర్ అక్టోబర్ 2(నిజం చెపుతాము ) చెన్నారావుపేట మండల ప్రభుత్వ స్కూల్ లో 1994-95 బ్యాచ్ తమ తోటి చిన్ననాటి మిత్రురాలు బొజ్జ పద్మ భర్త గుండెపోటుతో మరణించడం జరిగిందని విషయం తెలుసుకొని చిన్ననాటి మిత్రులందరు కలిసి శవయాత్రలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెండ్యాల యాదగిరి, గోపు వీర కరుణాకర్ రెడ్డి, పైడిపల్లి బాలరాజు, వరంగటి కత్తి కుమారస్వామి,అనుముల సుధాకర్, ఎలుగాల మహేందర్,గంట ఇంద్ర కర్ణాకర్ రెడ్డి , మన్నెం వీరేందర్ రెడ్డి, వలస సుజాత, నిమ్మల సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## కమిషనరేట్ లో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

### - అహింసే ఆయుధం.. అందరికి ఆదర్శం మహాత్ముని జీవితం: పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్



రామగుండం అక్టోబర్ 2, (నిజం చెపుతాం)జాతిపిత మహాత్మా గాంధీ జయంతి జయంతి వేడుకలను బుధవారం రోజున,రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,ఐజీ పోలీస్ అధికారులు గాంధీ,చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా సిపి మాట్లాడుతూ....జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం,ధర్మం,సహనం, అహింసా మార్గాలు ప్రతిఒక్కరూ అనుసరించాలని,గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని,ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు.దేశ పౌరులు,గాంధేయ మార్గంలో నడుచుకోవాలని,గాంధీ చూపిన బాటలో విధులు నిర్వర్తించి ప్రజలకు పోలీసు సేవలను అందించాలని సూచించారు.ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు,ఏఆర్ ఏసీపీ ప్రతాప్,ఆర్ఐ దామోదర్,మల్లేశం,ఆర్ ఎస్ఐ లు అనిల్, శ్రావణి,పోచలింగం, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జయంతి వేడుకలు





గూడూరు ప్రతినిధి అక్టోబర్ 02 (నిజం చెబుతాం) గూడూర్ మండల కేంద్రములో గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాలలు వేసి అక్కడి నుండి ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేశారు మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ గారు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం డి యాకూబ్ పాషా ప్రముఖులు పెద్దలు పింగిలి శ్రీనివాస్ మహిపాల్ మండల నాయకులు కన్నబోయిన వెంకన్న హెచ్ శివ ఇనుముల శ్రీనివాస్ గుగులోత్ జనార్ధన్ వాకుడోత్ చందులాల్ కోబుల్ తండ మాజీ ఎంపీటీసీ బోడ కవిత భాస్కర్ హరి నాయక్ భూక్య దవాస్కర్ భద్ర సింగ్ తదితరులు పాల్గొన్నారు

## నర్సంపేటలో ఎటువంటి పర్యవేక్షణలో లేని తూనికల

### - కొలతలశాఖా.అమాయక ప్రజల నుండి విచ్చలవిడిగా తూకం ఎక్కవ చూపించి దోచుకుంటున్న పండ్ల,కూరగాయల మరియు చాపల వ్యాపారులు.
### - సాయంత్రం వేళలో మురిగిపోయిన పండ్లను నమ్మించి అమ్ముతున్న వ్యాపారులు...
### - ఫుడ్ లైసెన్స్ లేకుండానే ఇష్టారాజ్యంగా నడుపుతున్న హెూటళ్ళులి.



నర్సంపేట టౌన్ రిపోర్టర్ అక్టోబర్ 02 (నిజం న్యూస్ )నర్సంపేట పట్టణం లో తూనికల కొలతలశాఖా లేరా.....అంటే అవుననే చెప్పాలి ఎందుకంటే తునికల కొలతలో జరుగుతున్న భారి మోసాలను పట్టించుకునే నాధుడే లేక అమాయక ప్రజల నుండి విచ్చలవిడిగా తూకం ఎక్కవ చూపించి దోచుకుంటున్న పరిస్థితి ఏర్పడుతుంది.ప్రజలు ఎ వస్తువైనా తీసుకున్నప్పుడు తూకం చూడగానే ఎక్కువ చూపెడుతుంది ..కానీ కంప్యూటర్ లో వేసి చూడగా అది తక్కువగా చూపెడుతుంది ఇలాంటివి గమనించని అమాయక ప్రజలు వ్యాపారాలు ఎంత చెప్తే అంత డబ్బులు ఇచ్చి తిసుకోపోవడం జరుగుతుంది.దీనిని ఎవరు గమనించక పోవడంతో రోజంతా ఎండనక వాననక కష్ట పడి కులీల డబ్బులతో పండ్లు గాని ,కూరగాయలు గాని ,చాపలు తీసుకొని పోయే అమాయక ప్రజలు, పండ్లు ,కూరగాయలు ,చాపలు అమ్మే వ్యాపారాల చేతిలో మోసపోవడ%శీ% తప్పని పరిస్థితి ఏర్పడుతుంది ప్రజలనుండి తక్కువ తూకం తో అడ్డగోలుగా డబ్బులు దోచుకుంటున్న పరిస్థితి నర్సంపేట పట్టణం లో తెలియకుండానే భారీగా కొనసాగుతుంది....కావున ప్రజలు అప్రమతంగా ఉండి ఇలాంటి జరిగినప్పుడు తూనికల కొలతల శాఖకు ఫిర్యాదు చేయగలరు.ఇలాంటివి జరుగకుండా ఉండాలంటే తూనికల కొలతల శాఖకు ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసేవిధముగా చర్యలు చేపట్టాలి.అదేవిధముగా ఫుడ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్నటువంటి హెూటళ్ళను కూడా వారిపై చర్యలు తీసుకోవాలని ,పండ్లను అమ్మే వ్యాపారాల పై కూడా ఇష్ట రాజ్యాంగ నడుపుతున్న వారిపై ఉన్నతాదికారులు చర్యలు తీసుకోవాలని కనీసం వారానికి ఒక్కసారైనా వివిధ శాఖలకు సంభందించిన అధికారులు పర్యవేక్షించాలని ప్రజల తరుపున కోరుకుంటున్నాము. ఇప్పటికైనా ఇలాంటి మోసాలకు పాల్పడకుండా ఉండేందుకు ప్రజలకు టోల్ ఫ్రీ

## దసరా పండుగకి ఉరికెళ్తున్నారా జాగ్రత్త పోలీస్ వారి సూచనలు పాటించండి



రామగుండం అక్టోబర్ 2 ,నిజం న్యూస్. సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి.స్వీయ రక్షణ కు ఇంట్లో సీసీ కెమెరా అమర్చుకోవటం మంచిది...1000 రూపాయల సిసి కెమెరా లక్షల విలువ చేసే ఆస్తులను కాపాడుతుంది ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకి,డయాల్ 100 కి సమాచారం అందించాలి :పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.రామగుండం కమిషనరేట్ పోలీసుశాఖ హెచ్చరిక...దసరా పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు,బంధువుల ఇండ్లకి,విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల, కాలనీ,అపార్టుమెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) ఓ ప్రకటనలో తెలిపారు.చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామన్నారు.ఈ సమయం లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోనీ ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ... సహకరించగలరు అని తెలిపారు.ప్రజలకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసుల సూచనలు: ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి,ఆభరణాలు, డబ్బులు,బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి.లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి.బీరువా తాళాలను ఇంట్లో ఇతరులకు అందుబాటులో ఉంచరాదు తమతో పాటే తీసుకెళ్లాలి.సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం,సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్లు ఏర్పాటు చేసుకోండం మంచిది.. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే, తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వండి.వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం.మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి.ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా వీల్స్ లాక్ తో,చైన్స్ తో పోల్స్,చెట్లకు లాక్ వెయ్యడం మంచిది. నమ్మకమైన వ్యక్తులను,వారి మొబైల్ నంబర్స్, ఆధార్ కార్డు డీటెయిల్స్ వారి గురించి పూర్తి వివరాలు తెలుసుకొని మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా పనిలో నియమించుకోవాలి.మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి.1000 రూపాయలకు ఆన్లైన్లో సీసీ కెమెరాలు లభిస్తున్నాయి అవి ఏర్పాటు చేసుకోవడం వలన లక్షల రూపాయల విలువైన ఆస్తులకు రక్షణ ఉంటుంది.ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని,పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు.సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టిన వేయాలి. ఇంటిముందు,ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి.ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చుమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్,పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది. మీ గ్రామం,పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి.ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ...సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుంది సీపీ తెలిపారు.

## సోషల్ మీడియాలో పోస్టులపై పోలీసుల నిఘా..



రామగుండం అక్టోబర్ 2 ,నిజం న్యూస్. రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టిన, ఫ్వార్వార్డ్ చేసిన జైలుకే :పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపిఎస్,లిచట్ట విరుద్దంగా మారణాయుధాలతో ఉన్న ఫోటోలను సోషల్ మీడియా ప్రొఫైల్ డిపి పెట్టడం నేరం.సామాజిక మాధ్యమాల్లో చట్టవ్యతిరేక పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక నిఘా ఉంటుంది.వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని కేసులు నమోదు చేసి, పిడి యాక్ట్ అమలు చేసి జైలుకు పంపిస్తామని పోలీస్ కమీషనర్ శ్రీ శ్రీనివాస్ ఐపిఎస్,(ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... రామగుండము పోలీస్ కమీషనరేట్ లో కొంతమంది ట్విటర్, ఫేస్‌బుక్,వాట్సాప్, యూట్యూబ్,ఇతర సోషల్ మీడియాలను వేదికగా కొందరు వివిధ రాజకీయ నేతలను టార్గెట్‌గా చేసుకుని కొందరు,దేవుళ్ళకు సంబంధించి కొందరు, ఓ మతాన్ని లేదా మతానికి సంబంధించిన ప్రముఖుల్ని టార్గెట్‌గా చేసుకుని,మరికొందరు పోస్టులు పెడుతున్నారు. కొంతమంది వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసుకుని, ప్రతి గ్రూపులలో ప్రజలను ధర్నాలు,రాస్తారోకోలు, గొడవలు,లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించే విధంగా గుమ్మికుడి వర్గ పోరును రెచ్చగొట్టే విధంగా సందేశాలు పంపడం వంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారు.ఓ వర్గాన్ని,వ్యక్తులను కించపరుస్తూ పోస్ట్ చేసినా,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో పుకార్లు ప్రచారం చేసినా జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు.అలాంటి వారికి జైలు శిక్ష,జరిమానాతోపాటు కేసు తీవ్రతను బట్టి జీవిత ఖైదు పడే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా..సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేముందు,వచ్చిన పోస్టులను ఫార్వర్డ్ చేసేముందు అవి నిజమా కాదా అని ఒకసారి ఆలోచించుకోవాలని సూచించారు.సోషల్ మీడియా వేదికగా మత ఘర్షణల కలిగేలాగా,లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించే వారిపై, మతాలను,కులాలను, ఒకరినొకరు కించపరుస్తూ గాని ,లేనిపోని అబద్దపు పుకార్లను సృష్టించె వారిపై 24/7 నిరంతరం రామగుండము పోలీస్ కమీషనరేట్ లో సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్ (ఎస్ ఎమ్ టీ సీ) ద్వారా సోషల్ మీడియా పోస్ట్ లపై సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా ఉంటుంది. కొందరు ఐపీ అడ్రస్ లు మార్చి ఏమార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. కొంతమంది వారి వ్యక్తిగత సోషల్ మీడియా ప్రొఫైల్ డిపిలుగా చట్ట విరుద్ధంగా మారణాయుధాలతో కూడిన ఫోటోలను పెట్టుకోవడం జరుగుతుందని వాటిని వెంటనే తొలగించాలని అని సిపి హెచ్చరించారు.

## ఎన్ సీ పీ పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలు



రామగుండం అక్టోబర్ 2 (నిజం చెపుతాం) స్థానిక గోదావరిఖని పట్టణంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో ఎన్సీపీ పార్టీ యువజన నాయకులు మొలుగూరి మహేష్ ఆధ్వర్యంలో.. భారత జాతిపిత మహాత్మా గాంధీ మరియు భారతదేశ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ మేకల శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి,లాల్ బహదూర్ శాస్త్రి ల చిత్రపటానికి పూల మాలలు వేసి,భారత స్వాతంత్ర్య ఉద్యమంలో వారు చేసిన సేవలను స్మరించు కున్నారు.ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ...భారత దేశ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్బంగా ప్రజలందరూ అహింసా మార్గంలో నడవాలని, భారత దేశ మొదటి రైల్వే శాఖ మతమంత్రి, మాజీ భారత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నినాదం జైజవాన్ జైకిసాన్ అనేది ఇప్పటికి మనందరం పాటించాలని,రామగుండం కార్పోరేషన్ ఏరియాలో భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసి,భవిష్యత్తు తరాలకు వారు చేసిన త్యాగాలు,వారి పోరాటాలు తెలిసే అవకాశం ఉంటుందని,కాబట్టి రామగుండం నగర మేయర్,కమీషనర్ లకు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పక్షాన జాతీయ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర,జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు,యువజన నాయకులు మొలుగూరి మహేష్,విద్యార్థి నాయకులు,నాగుల శివకుమార్,కుమ్మరి నాగార్జున,పొడిషెట్టి మణిదీప్,సదానందం గౌడ్, భాస్కర్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు



చెన్నరావుపేట రిపోర్టర్ అక్టోబర్ 2(నిజం చెపుతాము )చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ 155 జయంతి వేడుకలను, పార్టీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, తప్పేట రమేష్, మై బు సింగ్ రాథోడ్, మంచాల సదయ్య, నన్నే బోయిన రమేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, జోరు వీరయ్య, చెవ్వ వెంకన్న, భూక్య భాస్కర్, బాలు, వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నవారు.

## డెంగ్యూ జ్వరంతో విద్యార్థిని మృతి



చెన్నారావు పేట్ రిపోర్టర్ అక్టోబర్ 2(నిజం చెపుతాము ) చెన్నారావుపేట మండలము ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సంగెం దేవేందర్-రమా, కూతురు కళ్యాణి (20సం ) తీవ్రమైన డెంగ్యూ జ్వరం,రక్త కణాలు తగ్గడం వలన మరణించడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామస్థాయిలో ప్రాథమిక వైద్య కేంద్రాలు ఉన్నప్పటికీ సరైన వ్యాధి నిర్ధారణ పరీక్ష పరికరాలు లేనందున గ్రామస్థాయిలో చిన్న వయసులోనే ఇలాంటి మరణాలు సంభవిస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రాలలో వ్యాధినిర్ధారణ పరీక్ష పరికరాలను మరియు ఉన్నత స్థాయి వైద్య అధికారులను నియమిస్తే భవిష్యత్తులో ఇలాంటి మరణాలను అరికట్టే అవకాశం ఉంటుందని స్థానిక గ్రామ ప్రజలు మరియు కలామ్స్ ఫౌండేషన్ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

## దివ్యాంగురాలికి అండగా గంగరబోయిన రఘు



కురవి,నిజంచెపుతాం, అక్టోబర్ 2 : మహబూబాబాద్ జిల్లా కురవి మండలం సుధనపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు కురవి పెట్రోల్ బంక్ మేనేజర్ వేంపటి విజయ్ కుమార్ తన కూతురు దర్శిని జన్మదినం సందర్భంగా అదే గ్రామానికి చెందిన భూపతి వెంకన్న శోభ దంపతుల పుత్రిక దివ్యంగురాలు అయినటువంటి ఇందు కి వీల్ చైర్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో బాలిక తల్లితండ్రులు రఘుకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్యాన్ష్,గూడూరు సంతోష్,యాకన్న,బండారి కార్తీక్ తదితరులు పాల్గొన్నారులి

## అహింసతోనే అఖండ భారతావనికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్ముడు గాంధీజీ

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్,ఐపీఎస్




వనపర్తి జిల్లా బ్యూరో అక్టోబర్ 2 (నిజం చెపుతాం)మహాత్మాగాంధీ జయంతి వేడుకలు వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ, గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... గాంధీజీ సూచించిన శాంతి, అహింస, సత్యం మార్గంలో ముందుకు సాగాలని గాంధీ సన్మార్గంలో ప్రయాణిస్తూ నమ్మిన సిద్ధాంతాలను విలువలను నిబద్ధతతో ఆచరించడం వల్ల ఆయన కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం అయ్యాయని అన్నారు. స్వాతంత్రం కోసం గాంధీజి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు..యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందిని అన్నారు. దేశ అభివృద్ధి కోసం నిస్వార్థంగా మనమందరం సేవలు అందించాలని ఆయన ఆశయాల సాధనకు మనందరం కృషి చేయాలని అన్నారు.గాంధీజీ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన ఆశయాలను కొనసాగించడమే మన%శీ% ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీ వీరారెడ్డి డి సీ ఆర్ బి డీఎస్పీ కృష్ణ కిషోర్ ఆర్ఎల్ లు శ్రీనివాస్ అప్పలనాయుడు, ఎస్బి, ఎస్సై శివకుమార్, నరేష్,జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలు.. ఆలోచనలు కేసీఆర్ అమలు చేశారు

**- గాంధీ చూపిన మార్గంలోనే తెలంగాణ ప్రజల కళా సహకారం అయింది.**

**- డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు**

**- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా హాజరు.**



కల్వకుర్తి కడ్తాల్ ప్రతినిధి సిద్దిక్ అక్టోబర్ 02 ( నిజం చెపుతాం ):-తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గాంధీజీ ఆశయాలు ఆలోచనలను అమలు చేసి చూపించారని ఆ దిశలోనే చేసిన పోరాటానికి తెలంగాణ రాష్ట్ర కల సహకారమైందని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్, కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్వష్ లు అన్నారు. బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలో ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ వెంకటేష్ గుప్తా, కడ్తాల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ హాజరయ్యారు.అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పూలమాలలు

## అహింసా వాది అందరి ఆదర్శప్రాయుడు జాతిపిత మహాత్మా గాంధీ

### -వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి



వనపర్తి జిల్లా బ్యూరో అక్టోబర్ 2 (నిజం చెపుతాం)గాంధీ జయంతి సందర్భంగా మహాత్ముడి సేవలను స్మరించుకున్న- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిస్వాతంత్ర్యం పేరు చెబితే చాలు గుర్తొచ్చేది మహాత్మా గాంధీనే.తన ప్రాణాన్ని సైతం స్వాతంత్రం కోసమే అర్పించారు. అందుకే గాంధీ జయంతిని స్ఫూర్తివంతంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘ రెడ్డి గారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూమన దేశాన్ని స్వాతంత్ర్యం వైపు నడిపించిస్ఫూర్తిదాయకంగా నిలిచి స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్రధారి అయిన మహాత్ముడి సేవలను దేశమంతా స్మరించుకుంటుంది.స్వాతంత్రోద్యమంలో అహింస, శాంతి అనే ఆయుధాలను ఉపయోగించి ఆయన భారతదేశం నుండి బ్రిటిష్ పాలకులన పారదొలిన గొప్ప అహింసా వాది మహాత్ముడుగత తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకుని,ఉజ్వల భవిష్యత్తు కోసం పాటుపడేందుకు యువత కట్టుబడి ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారుకంటికి కన్ను అనుకుంటేప్రపంచం మొత్తం అంధులతోనే నిండిపోతుందిలిబిగాంధీజీ చెప్పిన అహింసను అనుసరించి శాంతియుతంగా,జీవిద్దాంబాపుజి మనకి అందించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకుంటూ భారతదేశాన్ని అభివృద్ధి చెందిన సంపన్న దేశంగా మార్చడానికిమన వంతు కృషి చేద్దాం

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

### -పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్



వనపర్తి జిల్లా బ్యూరో అక్టోబర్ 02(నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ఆధ్వర్యంలో బుధవారం రోజు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి మరియు లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మరియు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, పూలమాలలు వేయడం జరిగింది, ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ మరియు వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ మున్సిపల్ కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు కలిసి ఆ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి బైక్ ర్యాలీతో బయలుదేరి గాంధీ చౌక్ లో మహాత్మా గాంధీ విగ్రహానికి గజమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## వెల్జాల్లో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



కల్వకుర్తి తలకొండపల్లి ప్రతినిధి సిద్దిక్ అక్టోబర్ 2 ( నిజం చెపుతాం ):- తలకొండపల్లి మండలం పరిధిలోని వెల్జాల గ్రామంలో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు.సత్యం, అహింస ఆయుధాలుగా భారత దేశపు స్వేచ్ఛా స్వాతంత్ర్య సమరాన్ని ముందుండి నడిపిన జాతిపిత మహాత్మ గాంధీజీ జయంతి సందర్భంగా వెల్జాల్ సాయిబాబా గుడి ఆవరణలో ఉన్న మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాలర్పించిన వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు, వాసవి క్లబ్ వారు స్వరాజ్యం సాధించిన బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేయడమే మన కర్తవ్యం కావాలి. సమాజ హితమే అభిమతంగా తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్ముడు నడిచిన మార్గం మనకు స్ఫూర్తి కావాలని వాసవి క్లబ్ కాంగ్రెస్ నాయకులు కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేల్జాల్ మాజీ ఎంపీటీసీ మల్లెకేడి అంబాజీ, మాజీ ఉపసర్పంచ్లు బి నర్సింలు, ఎంఏ అజీజ్, తలకొండపల్లి సింగల్ విండో వైస్ చైర్మన్ కున రవికుమార్ వాసవి క్లబ్ అధ్యక్షులు కె. శ్రీనివాసులు, ఎస్ శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, ఈనాడు రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బాస్, కాంగ్రెస్ నాయకులు సి వెంకట్ రెడ్డి పి అశోక్ బాబు టి కృష్ణయ్య గౌడ్ మీ రాజు,పి విష్ణు, ఎండి యూసఫ్, సి లింగం యాదవ్, ఏ జగదీశ్వర్ రెడ్డి ఏ రాజేందర్ రెడ్డి, ఎస్ విజయ్ కుమార్,ఎండి నసిర్, ఏం శ్రీనివాస్ గౌడ్, సయిూద్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



కల్వకుర్తి తలకొండపల్లి ప్రతినిధి సిద్దిక్ ( నిజం చెపుతాం ):- తలకొండపల్లి మండలం పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన బైరపాకా జంగమ్మ అనారోగ్యంతో ఈరోజు ఉదయం మృతి చెందడం జరిగింది. గ్రామ బీఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3,000(మూడువేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్య రాములు, నరేష్ గౌడ్ , వెంకటయ్య, యాదయ్య, కృష్ణ, శ్రీను, మల్లేష్, వెంకటేష్ గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



వనపర్తి జిల్లా బ్యూరో అక్టోబర్ 02 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన వనపర్తి జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్రం కోసం తన ప్రాణాన్ని అర్పించారు.. మన దేశాన్ని స్వతంత్రం వైపు నడిపించి స్ఫూర్తిదాయకంగా నిలిచి స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహాత్ముడి సేవలను దేశమంతా స్మరించుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ తిరుపతయ్య ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సతీష్ యాదవ్, కౌన్సిలర్ బ్రహ్మచారి,రామ్ రెడ్డి , దేవన్న , మరియు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు



లోకేశ్వరం, అక్టోబర్ 02 ( నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలు బుధవారం ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. లోకేశ్వరంలోని పాత బస్టాండ్ దగ్గర గాంధీ విగ్రహానికి మండల నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.రాజురా మరియు బామ్ని కే గ్రామాలలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతు... శాంతితో స్వాత్రంత్ర్యం కోసం పోరాడిన గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేయడమే మన కర్తవ్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ అంగన్వాడీ టీచర్ పరాణ,గ్రామ విడిసి, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ కన్న కలల సాకారమే లక్ష్యం

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.**

**- మండల అధ్యక్షులు జగన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు**



కల్వకుర్తి అమనగల్ ప్రతినిధి సిద్దిక్ అక్టోబర్ 2 ( నిజం చెపుతాం ):-కల్వకుర్తి నియోజకవర్గం లోని అమనగల్ మండల కేంద్రంలో దేశ స్వాతంత్రోద్యమంలో శాంతి మార్గాన్ని ఎంచుకొని ప్రజా చైతన్యంతో దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహాత్మా గాంధీ కన్న కలలను సాకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు అమనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పిబిసి బోర్డు మెంబర్ ఠాకుర్ బాలాజీ సింగ్, పీసీసీ సభ్యులు అయిల్లా శ్రీనివాస్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ అహింస అనే రెండు నినాదాలతో గాంధీ స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధనంజయ, శేఖర్ గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాదర్ ఖాద్రి, ఖలీల్, జిల్లా నాయకులు కృష్ణ నాయక్, వస్పూల శ్రీశైలం, అబ్దుల్ అలీం, అబ్దుల్ ఖాదర్, అప్పం శీను, శివలింగం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజు, పట్టణ అధ్యక్షుడు వస్పూల శ్రీకాంత్, సురేష్ నాయక్, దేవరశెట్టి మహేష్, ఎంగలి ప్రసాద్, రహీం, కరీం, రఫీ, అశోక్, కాలే మల్లయ్య, గాజుల సురేష్, రాజ్యు నాయక్, శీను నాయక్, పర్వతాలు వెంకట్ రెడ్డి, షాబుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

**(నిజం చెబుతాం) పెబ్బేరు మండలం అక్టోబర్ 2**

పెబ్బేరు పురపాలిక అలాగే మండలంలోని వివిధ గ్రామాలలో ఇద్దరు మహోన్నత వ్యక్తులకు మండల ప్రజలు ఘనంగా స్మరించుకొని వారి సేవలను కొనియాడుతూ ఘనంగా నివాళులర్పించడం జరిగినది వారిలో ఒకరు మహాత్మా గాంధీ గారి జయంతి అలాగే శాస్త్రి గారి వారి ఇరువురివి జయంతిని పట్టణ పురపాలికలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీసాయినాథ్ వారి ఫోటోలకు పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు వారితోపాటు కమిషనర్ గారు అధికారులు అలాగే మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొనడం జరిగింది ఇకపోతే పెబ్బేరు మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మరియు గంధం రంజిత్ కుమార్ గారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గారి ఫోటోలు ఘనంగా పూలమాలతో స్మరించుకున్నారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది

## బుగ్గారం మండల కేంద్రం లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



నిజం న్యూస్ అక్టోబర్ 02 (బుగ్గారం) జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఆ తరువాత పండ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణ పాఠశాలలో ఇంటర్నేషనల్ ఆర్ట్ అండ్ కల్చరల్ ను నిర్వహించారు




నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 02( నిజం న్యూస్) నారాయణపేట శ్రీ నారాయణ పాఠశాలలో ఇంటర్నేషనల్ ఆర్ట్ అండ్ కల్చరల్ గాల నిర్వహించారు పాఠశాల ఫస్ట్ టర్మ్ సెలవులకు ముందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు నిర్వహించిన డ్రామా , కరాటే తల్లిదండ్రులను ఆకట్టుకుందని పాఠశాల యాజమాన్య తెలిపారు. డ్రామా లో నిర్వహించి స్వాతంత్ర్యానికి ముందు ఆ తరువాత భారత దేశం ప్రపంచాన్ని పాలించే సత్తా ఉందని చిన్నారులు చాలా చక్కగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ వాజిద్ పాషా ప్రధానోపాధ్యాయులు సరితా,డైరెక్టర్ భరత్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## కొత్త బాధి గ్రామంలో తాపీ మేస్త్రీల సమావేశం



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం అక్టోబర్ 2 (నిజం చెపుతాం న్యూస్)బాన్సువాడ మండలం కొత్తబాది గ్రామంలో బుధవారం నాడు తాపీ మేస్త్రీల సమావేశం జరిగింది. ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు పాల్గొని తాపీ మేస్త్రీల గురించి మాట్లాడటం జరిగింది. తాపీ మేస్త్రీలు మరియు నిర్మాణ రంగాల కార్మికులు లేబర్ కార్డు మన యూనియన్ ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి చేసుకోవాలని ఆయన తెలిపారు. లేబర్ కార్డు కలిగి ఉన్న వారికి డెలివరీ, మ్యారేజ్ బెనిఫిట్స్ వర్తిస్తాయని మరియు సహజ మరణం కు ప్రమాదవశాత్తు మరణాలకు కార్మిక శాఖ ద్వారా ఆర్థిక సహాయం అందుతుంది అని ఆయన తెలిపారు. మన యూనియన్ అనేక పోరాటాలు చేయడం మూలంగా భవన నిర్మాణ రంగాల కార్మికులకు వెల్ఫేర్ బోర్డును సాధించామని ఆయన పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న వెల్ఫేర్ బోర్డు ను ప్రైవేటుఇన్సూరెన్స్ కంపెనీ కి కట్టబెట్టే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలోసాయిలు,శ్రీనివాస్,నారాయణ తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయి కో కో పోటీలకు గురుకుల విద్యార్థి ఎంపిక



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబరు 02 ( నిజం న్యూస్) జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న సింగారం కూడలి దగ్గర ఉన్న దామరగిద్ద బాలుర సాంఘిక సంక్షేమ పాఠశాల లో ఎనిమిదో తరగతి చదువుతున్న బి. రాఘవేంద్ర జాతీయస్థాయి కో కో పోటీలకు ఎంపికైనాడని కోచ్ చక్రవర్తి తెలిపారు. ఈనెల 13, 14, 15 తేదీల్లో హైదరాబాదులోని మౌలాలి హౌసింగ్ బోర్డ్ ప్లే గ్రౌండ్ లో నిర్వహించిన 34వ రాష్ట్రస్థాయి కోకో పోటీల్లో మహబూబ్నగర్ జిల్లాకు ప్రాతినిధ్యం వహించిన బి.రాఘవేంద్ర కోకో పోటీలో ప్రతిభ చాటి జాతీయస్థాయి కోకో పోటీలకు ఎంపికయ్యాడని తెలిపారు. ఈనెల 28 నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకు ఝార?ండ్ లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో బి.రాఘవేంద్ర పాల్గొంటున్నాడని కోచ్ ఎస్.చక్రవర్తి తెలిపారు. ఈ సందర్భంగా బి.రాఘవేంద్రను ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కోకో సంఘం అధ్యక్షుడు ఒబెదుల్లా కొత్వాల్, జిల్లా కార్యదర్శి జి ఏ విలియమ్స్, సాంఘిక సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, పిడి నవీన్, పిడి గణేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థికి అభినందించారు.

## జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను అమలుపరచాలి

**- కులగననను వెంటనే చేపట్టాలి.**
**- బీసీ ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పల్నాటి నరేష్ నేత.**



మహేశ్వరం, అక్టోబర్ 2 నిజం, చెబుతాం న్యూస్ ప్రతినిధి:జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను అమలు పరచాలని, రాష్ట్ర ప్రభుత్వం కుల గణనను వెంటనే చేపట్టాలని బీసీ ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పల్నాటి నరేష్ నేత డిమాండ్ చేశారు. బుధవారం నాగారం గ్రామంలో బీసీ, ఎస్సీ , ఎస్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఆయన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలలో ఎవరి వాటా ఎంతనో తేల్చాలని కుల గణనను నిర్వహించిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కులగనలను చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేటాయించాలని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజులలో బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు రాజకీయ పార్టీలకతీతంగా ఏకం కావలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల నాయకులు ఆత్మగౌరవ పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన తెలిపారు. త్వరలోనే బీసీ, ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఒక సభ ఏర్పాటు చేస్తామని ఆ సభకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను ఆహ్వానించ నున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గణపురం రాజు, యువజన సంఘం నాయకుడు బూర్గుల నవీన్, బీసీ, ఎస్సీ ,ఎస్టీ సంఘం నాయకులు వెంకటేష్ యాదవ్, కావలి శ్రీకాంత్, దాస శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పై దాడి హేయమైన చర్య



చేవెళ్ల, అక్టోబర్ 01 (నిజం న్యూస్ ) : మూసి నిర్వాసితులకు భరోసా ఇచ్చేందుకు వెళ్తున్న కేటీఆర్?పై జరిగిన దాడి హేయమైన చర్య అని బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకులు సందీప్ రెడ్డి అన్నారు. కేటీఆర్ కాన్వాయ్ పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. సందీప్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిపక్షాల మీద దాడి చేయడమే ప్రజాపాలనా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజాపాలన కాదని గుండా రాజ్యం నడుస్తున్నదన్నారు. ప్రజల హక్కులు పూర్తిగా కాలరాయబడ్డాయని పేర్కొన్నారు. తెలంగాణకున్న మంచి పేరును మంటగలిపి బీహార్ లాగా తెలంగాణను మారుస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందన్నారు. దేశంలో తెలంగాణ పోలీసులు అంటే మంచి పేరు ఉండేది, కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి పోలీసులను చెడగొడుతున్నారని పేర్కొన్నారు. అసలు తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఉందా? లేదా? అని ప్రశ్నించారు. పోలీసు అధికారులు ఒక విషయం గుర్తు పెట్టుకోండి ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి శాశ్వతం కాదని గుర్తు చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేశారన్న విషయం వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నదని, వెంటనే కాంగ్రెస్ గూండాలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలబడడాన్ని ఎవరు ఆపలేరన్నారు. కాంగ్రెస్ తాటాకు చప్పుళ్ళకు బీఆర్ఎస్ పార్టీ భయపడదని హెచ్చరించారు.

## శ్రీ శ్రీ బంగారు మైసమ్మ కాశీ వైద్యనాథ దేవాలయంలో అన్నదానం



మహేశ్వరం, అక్టోబర్ 2 నిజం, న్యూస్ ప్రతినిధి:సరూర్నగర్ పట్టణంలోని శ్రీ శ్రీ బంగారు మైసమ్మ కాశీ వైద్యనాథ దే స్థానంలో అమావాస్య సందర్భంగా 500 మందికి భక్తులకు గోల్డెన్ వాకర్స్ టీం( ఆర్యవైశ్య గ్రూప్ ) అన్నదానం నిర్వహించారు . ఈ సందర్భంగా హాజరైన గోల్డెన్ వాకర్స్ టీం సభ్యులు ఎన్టీఆర్ కృష్ణ, నాగేష్ గుప్తా, కూర శ్రీనివాస్ గుప్తా, .చోలే ఆనంద్ గుప్తా, పి వి టి మార్కెట్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కైరం కొండ ధనంజయ నేత, చిక్క మల్లికార్జున్ నేత, కర్మన్ఘాట్ హనుమాన్ టెంపుల్ ట్రస్టు బోర్డు మెంబర్ బబ్బూరి ఆనంద్ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ.. బంగారు మైసమ్మ దేవాలయంలో గత మూడు సంవత్సరాలుగా ప్రతిరోజు 200 మందికి పైగా అమావాస్య రోజు దాతల సహాయంతో 500 మందికి పైగా సరూర్నగర్ పట్టణ చరిత్రలోనే ఒక గొప్ప సంకల్పంతో శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ దేవాలయం ఫౌండర్ ట్రస్టీలు బేరా బాలకిషన్ ( బాలన్న ) ఆకుల అరవింద్ కుమార్ ల కృషి ఎంతో గొప్పదని వారు కొనియాడారు. హిందూ దేవాలయాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## గాంధీ, శాస్త్రిల జయంతి సందర్భంగా నివాళు లర్పించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

**- బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు**



షాద్ నగర్ నిజం న్యూస్ఈ తరానికే కాదు ఏ తరానికైనా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ఇలాంటి మహనీయులే ప్రజలకు ఆదర్శమని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్, మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డిలు కొనియాడారు. అక్టోబర్ 2 పురస్కరించుకొని మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతులను టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గంజ్ రోడ్డులో గల మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, ప్రముఖ సీనియర్ నేత నాగిళ్ల గోపాల్ గుప్తా, బీఆర్ఎస్ స్థానిక కౌన్సిలర్లు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ.. అహింస ఆయుధంగా చేసుకొని భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో గాంధీజీ కీలకప

# ఘనంగా మహాత్మ గాంధీ 155వ జయంతి వేడుకలు





శేరిలింగంపల్లి, అక్టోబర్ 02 ( నిజం చెపుతాం ) : – ఈరోజు అనగా 02/10/2024 న శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 155 గాంధీ జయంతి వేడుకలు సందర్భంగా శేరిలింగంపల్లి 106 డివిజన్ లింగంపల్లి విలేజిలో గాంధీజీ జయంతి ఘనంగా వేడుకలు నిర్వహించిన శేరిలింగంపల్లి బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మరియు శేరిలింగంపల్లి 106 డివిజన్ మరబోయిన రవి యాదవ్ కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. గాంధీ గారు నడిచిన బాటలో నడిచి ఈ దేశాన్ని శాంతివతంగా ఉంచాలని కులమత బేధాలు లేకుండా అందరూ కలిసి ఉండి అందరం ఒకటే అని పలు దేశాలు చెప్పుకోవడం గర్వంగా ఉంది. మన భారత దేశమే అందరికీ ఆదర్శంగా ఉండాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో %ఖచీ%.రాములు, రాజేశ్వరమ్మ, లింగం శీను, మల్లేష్ గౌడ్ ,రవి. రహీం పట్లోళ్ల నరసింహారెడ్డి. సంపత్ యాదవ్. శ్రీకాంత్ యాదవ్. మహేష్ యాదవ్, సురేష్,శశికళ,స్వరూప, దివ్య, చింతకింది సత్యనారాయణ గౌడ్, ఎస్ గంగాధర్ గౌడ్, కొండకల్ శ్రీనివాస్ గౌడ్, జి నవీన్ గౌడ్, కే ప్రభు గౌడ్, గడ్డం శీను, ముని భాయ్ , జావిద్ భాయ్ ,భాస్కర్,ఆర్.జమ్మయ్య , తదితరులు పాల్గొన్నారు.

### శేరిలింగంపల్లిలో...

శేరిలింగంపల్లి మియాపూర్ లోని మక్త మహబూబ్ పెట్ సెంటర్ లో అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ప్రసాదించిన మహానాయకుడు సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రభోధించిన మన జాతిపిత “మహాత్మ గాంధీ” 155వ జయంతి ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ రవీందర్ మరియు తదితర డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులతో కలిసి మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం గాంధీ జయంతి సందర్భంగా పర్యావరణం.. పచ్చదనం లో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ..అహింస అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమికొట్టిన సమరయోధుడు అని, యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత, సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాదిమంది భారతీయులకు స్వేచ్చ, స్వాతంత్రం అందించిన జాతిపిత మహాత్మా గాంధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ పలు శాఖల సంబంధిత అధికారులు, శేరిలింగంపల్లి నియజకవర్గ ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, జిహెచ్ఎంసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### చేవెళ్ల, అక్టోబర్ 02 (నిజం న్యూస్) :

మహాత్మాగాంధీ చూపిన మార్గం అనుసరణీయమని, ఆయన చూపిన అహింస మార్గంలో పయనిస్తూ, శాంతియుతంగా



జీవించడమే గాంధీకి మనమిచ్చే నివాళి అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని చేవెళ్ల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో అహింస, సత్యాగ్రహంతో మహాత్మాగాంధీ ముఖ్య పాత్ర పోషించారని గుర్తు చేశారు. సత్యగ్రహమే ఆయుధంగా, అహింస, శాంతి మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరెందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనే ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శంకర్, పడాల రాములు, గంగి యాదయ్య, మైనారిటీ నాయకులు చాన్ పాషా, మరియు నూతనంగా నియామకమైన చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, డైరెక్టర్లు ఎరుకల బాలయ్య, ఎండీ హనీఫ్, నక్కలపల్లి మల్లేష్, కొజ్జంకి సత్యనారాయణ, గోటూరి సుదర్శన్, కుర్వ యాదయ్య, తుమ్మలపల్లి జంగయ్య, కె వెంకట్‌రెడ్డి, అక్నాపురం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### చేవెళ్ల, అక్టోబర్ 02 (నిజం న్యూస్) :

మహాత్ముడు చూపిన బాటలో ప్రతిఒక్కరూ నడవాలని ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా పీఏసీఎస్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సాధనలో గాంధీజీ పాత్ర మరువలేనిదని, భారతదేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని తెచ్చిన మహనీయుడని కొనియాడారు. సత్యం, అహింస సిద్ధాంతాలను



ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు. నేటి యువత ఆయన సిద్ధాంతాలను పాటించాలని సూచించారు. ప్రతీ ఒక్కరు ఆ మహనీయుడి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం ఆ సంఘంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ ఛైర్మెన్ ఎర్ర మల్లేష్, డైరెక్టర్లు పీ రాములు, ఉపేందర్ సింగ్, రాఘవ రెడ్డి, నరేందర్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, లక్మయ్య, మాధవ రెడ్డి, బాలమ్మ, సునీల్, శివశంకర్ రెడ్డి, సీఈఓ భరత్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

### జూబ్లీహిల్స్ అక్టోబర్ 2 నిజం, న్యూస్ ప్రతినిధి:



జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ పరిధిలో మహాత్మా గాంధీ జయంతి సందర్బంగా స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పాల్గొన్నారు బ్రహ్మ శంకర్ నగర్ నుంచి రాజీవ్ గాంధీ నగర్ వరకు స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించా స్థానికంగా రోడ్ల వెంట ఉన్న మట్టి రాళ్ళను చెత్తను జీహెచ్ఎంసీ అధికారుల సహకారంతో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి శుభ్రం చేసారు అయన పరిసరాలు పరిశు భ్రంగా ఉంటేనే వ్యక్తులు ఆరోగ్యంగా ఉంటారని పరిసరలు పరిశుభ్రం చేసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యతని అయన పేర్కొన్నారు అనంతరం గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు గాంధీ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధనలో గాంధీజీ పాత్ర మరువలేనిదని భారతదేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని తెచ్చిన మహనీయుడని కొనియాడారు సత్యం అహింస సిద్ధాంతాలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి %ూమీూ% సోలేమాన్, జిహెచ్ఎంసి సిబ్బంది స్థానిక నాయకులు పాల్గొన్నారు

# గాంధీ చూపిన మార్గంలో పయనించాలి...

**- తుక్కుగూడ మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన గాంధీ జయంతి వేడుకలలో పాల్గొన్న చైర్ పర్సన్ బరిగల హేమలత రాజు గౌడ్.**

మహేశ్వరం, అక్టోబర్ 2 నిజం చెబుతాం, న్యూస్ ప్రతినిధి: గాంధీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని తుక్కుగూడ మున్సిపల్ చైర్పర్సన్ బరిగల హేమలత రాజు గౌడ్ అన్నారు. బుధవారం తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలలో వారి చిత్రపటాలకు కమిషనర్ వెంకట్ రామ్ తో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వాతంత్ర పోరాటంలో ఎంతోమంది మహానుభావులు తమ ప్రాణాలను అర్పించడం జరిగిందని ఆమె తెలిపారు. ఆ మహనీయుల ఆశయ సాధన కోసం మనం పయనించినాడే వారికి ఘనమైన నివాళులు అర్పించిన వాళ్ళ మైతామని ఆమె పేర్కొన్నారు. అనంతరం తుక్కుగూడ పురపాలక సంఘంలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన శానిటేషన్ సిబ్బందిని ఆమె ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటరామ్ , మేనేజర్ పర్వతాలు, వైస్ చైర్మన్ భవాని వెంకటరెడ్డి , కౌన్సిలర్లు బోధ యాదగిరిరెడ్డి, కొప్పుల పద్మ శివయ్య గౌడ్, బూడిద



తేజస్విని శ్రీకాంత్ గౌడ్, రెడ్డి గల్ల సుమన్, జాపాల భావన సుధాకర్, సీనియర్ అసిస్టెంట్లు వెంకటేష్, జంగయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### మహేశ్వరంలో...

మహేశ్వరం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో శైలజ రెడ్డి గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం




మహేశ్వరం గ్రామ పంచాయతీ వద్ద జరిగిన గ్రామ సభలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అశోక్ కుమార్, మహేశ్వరం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంగారు గల్ల లాజర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్, శివగంగా దేవాలయ చైర్మన్ అల్లె కుమార్, మాజీ సర్పంచ్ ఆనందం, నాయకులు కరోల్ల రాములు, యాదగిరి, ర షీద్, ఆగమయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మునికి ఘన నివాళి

**- మండల వ్యాప్తంగా జయంతి వేడుకలు**
**- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు**

చేవెళ్ల, అక్టోబర్ 02 (నిజం న్యూస్) :చేవెళ్ల మండల కేంద్రంతోపాటు, మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిధిలోని ముడిమ్యాల పీఏసీఎస్ కార్యాలయంలో ఆ సంఘం చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అదేవిధంగా చేవెళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో హిమబిందు స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో అహింస, సత్యాగ్రహంతో మహాత్మాగాంధీ ముఖ్య పాత్ర పోషించారని గుర్తు చేశారు. సత్యగ్రహమే ఆయుధంగా, అహింస, శాంతి మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరెందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనే ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శంకర్, పడాల రాములు, గంగి యాదయ్య, మైనారిటీ నాయకులు చాన్ పాషా, మరియు నూతనంగా నియామకమైన చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, డైరెక్టర్లు ఎరుకల బాలయ్య, ఎండీ హనీఫ్, నక్కలపల్లి మల్లేష్, కొజ్జంకి సత్యనారాయణ,



గోటూరి సుదర్శన్, కుర్వ యాదయ్య, తుమ్మలపల్లి జంగయ్య, కె వెంకట్‌రెడ్డి, అక్నాపురం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముడిమ్యాల పీఏసీఎస్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంఘం చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. సత్యం, అహింస సిద్ధాంతాలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు. నేటి యువత ఆయన సిద్ధాంతాలను పాటించాలని సూచించారు. ప్రతిఒక్కరూ ఆ మహనీయుని ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ ఛైర్మెన్ ఎర్ర మల్లేష్, డైరెక్టర్లు పీ రాములు, ఉపేందర్ సింగ్, రాఘవ రెడ్డి, నరేందర్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, లక్మయ్య, మాధవ రెడ్డి, బాలమ్మ, సునీల్, శివశంకర్ రెడ్డి, సీఈఓ భరత్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు. చేవెళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో హిమబిందు మాట్లాడుతూ.. మహాత్ముడు మనకు బోధించిన శాంతి, సత్యం, అహింసా మార్గాలు ఎప్పటికీ అనుసరణీయమన్నారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి మాట్లాడుతూ.. సమాజ హితమే అభిమతంగా తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్ముడు నడిచిన మార్గం అందరికి స్ఫూర్తి అన్నారు. అనంతరం నూతనంగా నియామకమైన చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్





బేగరి రాములు, డైరెక్టర్లు ఎండీ హనీఫ్, లలిత రాములు, చేవెళ్ల గ్రామ పంచాయతీ నూతన ప్రత్యేక అధికారినిగా నియమించబడిన ఎంపీడీవో హిమబిందు లను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచులు టేకులపల్లి శ్రీనివాస్, గంగి యాదయ్య, కాంగ్రెస్నా యకులు మధుసూదన్ రెడ్డి, చాన్ పాషా, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, అంగన్వాడీ టీచర్, ఆశావర్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మారుతున్న వాతావరణ పరిస్థితులు దృష్ట్యా బస్తిలలో ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 02 ( నిజం చెపుతాం ) : – కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆదేశాలు మేరకు, కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ ఏ బ్లాకులో 3వ నంబర్ వీధిలో గల పెద్ద ఓపెన్ నాలాను క్లియర్ చెయ్యటం జరుగుతున్నది. పెద్ద నాలాలో పేరుకుపోయిన మట్టి, రాళ్ళను, చెత్తను జీహెచ్ఎంసీ అధికారులు సహకారంతో జేసీబీతో తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ, స్థానిక నాయకులు, ప్రజలు విజ్ఞప్తి మేరకు ప్రేమ్ నగర్ ఏ బ్లాకులో గల పెద్ద ఓపెన్ నాలాను క్లియర్ చేయించటం జరుగుతున్నదని తెలియజేశారు. ఈ మధ్య కాలంలో అనుకోకుండా అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాలకు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ జీహెచ్ఎంసీ అధికారులతో కలసి జేసీబీ సహాయంతో క్లియర్ చేయించటం జరుగుతున్నదని అని తెలిపారు. పై బస్తీలు, కాలనీలల నుండి వచ్చే మురుగు నీరు ప్రేమ్ నగర్ ఏ బ్లాకులోని పెద్ద నాలాలోనికి చేరుతుందని కాబట్టి ఎప్పటికప్పుడు ఈ పెద్ద నాలా యొక్క స్థితిని సమీక్షిస్తూ క్లియర్ చేయించటం జరుగుతున్నదని కార్పొరేటర్ హమీద్ పటేల్ తెలియజేశారు.

# గోల్కొండ శ్రీ జగదాంబిక అంకాలి ఎల్లమ్మ దేవాలయం ఈవో పదవీ విరమణ...



గండిపేట్, అక్టోబర్ 2 (నిజం చెపుతాం): గోల్కొండ శ్రీ జగదాంబికా మహంకాళి అమ్మవారి (ఎల్లమ్మ) దేవాలయంలో ఈవో శ్రీనివాస్ రాజు పదవీ విరమణను బుధవారము పొందారు. ఈ సందర్భంగా ఆలయంలో ఈవో శ్రీనివాసరాజును ఆలయ వృత్తి పని వారి సంఘం ఆధ్వర్యంలో బంగారు ఉంగరం తో పాటు ఎల్లమ్మ తల్లి యొక్క విగ్రహ రూపాన్ని బహుకరించారు. వృత్తి పని వారి సంఘం అధ్యక్షులు తంగడపల్లి శివ శంకర్, మాజీ అధ్యక్షులు బొమ్మల సాయిబాబా చారి, నర్సింగరావు, కాసాల శంకర్, నాగన్న, సుధీర్, రవి, శ్రవణ్, అశోక్, సర్వేశ్, శ్రీకాంత్, నవీన్, శీను, ధనరాజ్,, రాజు, శివ, లీలావతి, మహేష్, ప్రశాంత్, విజయ్, సూర్య, సురేష్, ప్రసాద్, లు సన్మానించిన వారిలో ఉన్నారు.

# ఫిలిమ్ నగర్ కల్చరల్ సెంటర్ అధ్యక్షులు కె. ఎస్. రామారావు కు ఎన్. టి. ఆర్. శత జయంతి కమిటీ సత్కరించింది



జూబ్లీహిల్స్ అక్టోబర్ 2 నిజం, న్యూస్ ప్రతినిధి ఫిలిమ్ నగర్ కల్చరల్ సెంటర్ ఇవ్వాళ దేశంలోనే ఇంత ప్రతిష్టాత్మకంగా ఉన్నదంటే అందుకు ఆద్యులు నందమూరి తారక రామారావు గారేనని అధ్యక్షులు కె. ఎస్. రామారావు తెలిపారు. 2024 – 25 సంవత్సరాలకు ఎఫ్. ఎన్. సి. సి అధ్యక్షులుగా ఎన్నికైన కె. ఎస్. రామారావు ను ఎన్. టి. ఆర్. శత జయంతి కమిటీ సత్కరించింది ఈ సందర్భంగా కె. ఎస్. రామారావు మాట్లాడుతూ.. 1995లో ఎన్. టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డి. వి. ఎస్. రాజు గారి ద్వారా మద్రాస్ లో స్థిరపడిన మా అందరినీ ఆహ్వానించారు. మద్రాసు నుంచి మా అందరినీ హైదరాబాద్ కు తరలి రమ్మన్నారు. అప్పుడు ఫిలిమ్ నగర్ లో మా అందరికీ ఒకే సమావేశమందిరం కావాలని అడిగాము, వారు వెంటనే ఫిలిమ్ నగర్ లో స్థలం చూసుకోమ్మన్నారు. మేము ఇప్పుడున్న కొండను ఎంపిక చేసుకొని చెప్పాము, వారు వెంటనే అధికారులను పిలిపించి ఫైల్ సిద్ధం చెయ్యమన్నారు. అయితే ఆ తరువాత జరిగిన రాజకీయ పరిణామాలతో చంద్ర బాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యారు. రామారావు గారు స్థలం ఇస్తామని చెప్పిన సంగతి బాబు గారితో చెప్పగానే మరో మాట లేకుండా ఈ స్తలాన్ని కల్చరల్ సెంటర్ కు కేటాయించారు. చంద్ర బాబు గారే శంకుస్థాపన చేసి ప్రారంభించారని కె. ఎస్. రామారావు తెలిపారు.ఎన్. టి. ఆర్.సెంటినరీ కమిటీ చైర్మన్ టి. డి. జనార్దన్ మాట్లాడుతూ.. తెలుగు సినిమా రంగంలో కె. ఎస్. రామారావు గారంటే ఒక బ్రాండ్, ఆయన హయాంలో ఫిలిమ్ నగర్ కల్చరల్ సెంటర్ బహుముఖాలుగా అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నా అన్నారు.ఎన్. టి. రామారావు గారు హీరోగా నటించిన 'విచిత్ర కుటుంబం' సినిమా ద్వారా 1969లో అసిస్టెంట్ దర్శకుడుగా కె. ఎస్. రామారావు సినిమా రంగంలోకి ప్రవేశించారని భగీరథ తెలిపారు.ఈ సమావేశంలో ఎన్. టి. ఆర్. కమిటీ సభ్యులు, రవి శంకర్, మధుసూదన రాజు, రాంబాబు పర్వతనేని, శ్రీపతి సతీష్ పాల్గొన్నారు. %ఖీచీజజ% అధ్యక్షులు కె. ఎస్. రామారావు కు ఎన్. టి. ఆర్. శత జయంతి కమిటీ సత్కరించింది.

# సాహిత్యానికి డాక్టర్ విజయభారతి పునర్ మూల్యాంకనం.

**- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం.**

మహేశ్వరం, అక్టోబర్ 2 నిజం, న్యూస్ ప్రతినిధి: అంబేద్కర్ ఆలోచన ధోరణితో తెలుగు సాహిత్యానికి డాక్టర్ బోయి విజయ భారతి పునర్ మూల్యంకనం చేశారని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తెలుగులో అంబేద్కర్ వాల్యూమ్స్ కి సంపాదకురాలిగా ఆవిడ చేసిన కృషి అసమాన్యమైనదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. బుధవారం ఉదయం లకిడికాపూల్ లోని అంబేద్కర్ రిసోర్సెస్ సెంటర్ లో ఏర్పాటు చేసిన డాక్టర్ విజయభారతి సాంగ్స్ ఆత్మీయులు స్నేహితులు ఉద్యమకారులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం దళిత స్త్రీ శక్తి కన్వీనర్ గేడ్డం ఝాన్సీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజయ భారతి రచనలు సమాజంలోని వివక్షత, అణచివేతలపై తన కలాన్ని ఎక్కుపెట్టి హక్కుల కోసం నినదించారని ఆయన పేర్కొన్నారు. ఆమె రచనలు నేటి తరానికి ఆదర్శమని ఆయన కొనియాడారు. తన ఆత్మ కథను కూడా రాశారని కానీ అది ప్రచురణకు చేరువవుతున్న తరుణంలోనే ఆమె భౌతికంగా దూరం అవటం అత్యంత బాధాకరమని ఆయన తెలిపారు. దళిత, మహిళ ,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ



సభలో విశ్రాంత న్యాయమూర్తి చంద్రయ్య, నిమ్మ నారాయణ, ప్రొఫెసర్ మహిత, డాక్టర్ కోహి కోటేశ్వరరావు, ప్రొఫెసర్ సుధారాణి, ప్రొఫెసర్ సుజాత సూరేపల్లి, గణముల జ్ఞానేశ్వర్, కాటంరాజు, అడ్వకేట్ పివి రమణ, డాక్టర్ మాధవి, మీరా సంఘమిత్ర, సజయ, గాదే ఝాన్సీ, చిక్కుడు ప్రభాకర్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, ఇంద్రవెల్లి రమేష్, బమ్మి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన 155 గాంధీ జయంతి

జూబ్లీహిల్స్ అక్టోబర్ 2 నిజం, న్యూస్ ప్రతినిధి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బక్కని నర్సింహులు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో అహింస సత్యాగ్రహంతో మహాత్మాగాంధీ ముఖ్య పాత్ర పోషించారని గుర్తు చేశారు. సత్యగ్రహమే ఆయుధంగా అహింస శాంతి మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడని కొనియాడారు ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు అనంతరం బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా మహిళలకు తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు అరవింద్ కుమార్ గౌడ్ లు తమ శుభాకాంక్షలను తెలియజేశారు. బొడ్డెమ్మతో మొదల్కె ఎంగిలి పూవ్వు బతుకమ్మ.. సద్దుల బతుకమ్మ.. ఇలా తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మ పండుగ రకరకాల పూలను త్రికోణాకారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ తిరుగుతూ మహిళలు బతుకమ్మ పాటలను పాడుతూ తమ కష్టసుఖాలను తెలుపుకుంటారు.



బతుకమ్మ పండుగను తెలంగాణనేలపై శతాబ్దాలుగా జరుపుకుంటున్నారు. ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ ఇది భూమితో జలంతో మానవ అనుబంధాన్ని సంబరంగా ఈ పండగను జరుపుకోవడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకకర్తలు పాల్గొన్నారు

# నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులకు సన్మానాలు ఎందుకో? సామాన్య - ప్రజల ఆరోపణ..

మాడ్గుల అక్టోబర్ 02 (నిజం చెపుతాం):ఒకప్పుడు మండలంలో విధులు సక్రమంగా నిర్వహించి పది మందితో మంచి అధికారిగా గుర్తింపు పొందిన వారు బదిలీపై వెళ్తున్న సమయంలో వారికి ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించి సన్మానాలు చేసేవారు కానీ నేడు అధికారి విధులలో చేరినప్పుడే సన్మానాలు చేసే కొత్త ఆనవాయితికి పైరవీకారులు,రాజకీయ నాయకులు తెర లేపడం చర్చనీయంగా మారింది.ఒక అధికారి విధులు నిర్వహించడానికి మండలానికి రాగానే కొంతమంది పైరవీ కారులు రాజకీయంగా గుర్తింపు తెచ్చుకోవాలని అభిలాష పడే వారు దండలు శాలువాలతో అధికారులు వద్దంటున్న సన్మానాలు చేసే వరవడికి శ్రీకారం చుట్టడం వెనుక ఎన్నో ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఉదాహరణకు మాడ్గుల మండలంలో నూతనంగా వచ్చే అధికారులకు సన్మానాలు చేసే కార్యక్రమంలో సీనియర్ నాయకులు,ప్రజాప్రతినిధులు దూరం ఉంటుండగా ఇప్పుడిప్పుడే రాజకీయంగా వెలుగొందాలనే వారు అధికారులకు సన్మానాలు చేసి వాటిని ఫేస్బుక్కులలో స్టేటస్ పెట్టుకొని మాకు వారితో పరిచయాలు ఉన్నాయని నమ్మబలికి మోసాలకు పాల్పడుతున్న సంఘటనలు తరచు జరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. విధులలోకి వచ్చే అధికారులు బాధ్యతలు తీసుకుంటున్న తరుణంలో తోటి కార్యాలయ ఉద్యోగులే స్వాగతం పలికే ఆనవాళ్లు ఎన్నో ఏళ్ల నుంచి ఉన్నాయని నూతనంగా వచ్చే వారికి సన్మానాలు చేసే కార్యక్రమాలను కొంతమంది అధికారులు సున్నితంగా తిరస్కరించిన వచ్చిన వారిని బలవంతంగా శాలువాలు కప్పించుకొని ఇదేమి ఆచారం రా బాబు అంటు గునుగుకున్న వారు అధికంగానే ఉన్నారు. ఏదేమైనాప్పటికి మన కార్యాలయాలకు వచ్చే అధికారులకు ప్రజల అవసరాలను తీర్చే విధంగా కృషి చేయాలని కోరాలే తప్ప శాలువాలు పూలదండలతో సన్మానాలు చేయడం వెనక మనం దిగజారే ప్రమాదం ఉంటుందని వారు మన ప్రాంతంలో సమర్ధవంతంగా విధులు నిర్వహించిన తదుపరి బదిలీపై లేక పదవి విరమణ చేసుకున్న సందర్భంలో వారికి ఘన సన్మానం చేస్తే మన ప్రాంత వాసులను ఎప్పటికీ గుర్తుంచుకుంటున్నారనే విషయాన్ని మండలంలోని ప్రతి ఒక్కరు గమనించాలని విద్యావంతులు మేధావులు సూచించడం గమనార్హం.

# ఘనంగా జాతిపితకు నివాళులు..





**- నివాళులు అర్పించిన రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రులు...**

గండిపేట్, అక్టోబర్ 2 (నిజం చెపుతాం): జాతిపిత మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని లంగర్ హౌస్ బాపు ఘాట్ లో బుధవారం ఉదయం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండ సురేఖ, పి. సి. సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, అనిల్ కుమార్ యాదవ్, మేయర్ జి.విజయ లక్ష్మి, కార్వాన్ ఏ, బి బ్లాకుల అధ్యక్షులు కూరాకుల కృష్ణ, చంటిబాబు, రఘుపాల్ రెడ్డి, బాపు స్మృతి ప్రతినిధి పరమానందం, బిజెపి నాయకులు పూర్ణచంద్రరావు, ఆకుల గోవర్ధన్, ఉదయ్ కుమార్ జాతిపిత సమాధికి నివాళులు అర్పించారు. స్మారక భవనంలో సర్వమత ప్రార్థన చేశారు. అనంతరం బాపు స్మారక భవనం ఆవరణంలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి, జిహెచ్ఎంసి ఇన్చార్జి డిసి నరసింహులు, ఈ ఈ వెంకట శేషయ్య, జలమండలి సిజియం వినోద్ భార్గవ్, జలమండలి జిఎం సుబ్రహ్మణ్యం, మేనేజర్ రమేష్, వివిధ శాఖల అధికారులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కాగా జలమండలి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా పోస్టర్ను ఆవిష్కరించారు. కాగా కార్యక్రమానికి వచ్చిన పాఠశాల విద్యార్థులు మంచినీటి బాటిల్స్ తీసుకొని తాగుతుండగా, టూరిజం శాఖ డీజీఎం ముందే సిబ్బంది విద్యార్థుల చేతుల నుంచి మంచినీటి బాటిల్స్ గుంజుకుని దాచి పెట్టేందుకు ప్రయత్నం చేశారు. వెంటనే గమనించిన మీడియా ప్రతినిధులు విద్యార్థులకు మంచినీటి బాటిల్లు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో, చివరికి చేసేదేమీ లేక టూరిజం శాఖ సిబ్బంది దాచిపెట్టుకున్న మంచినీళ్లు బాటిళు విద్యార్థులకు అందజేశారు.

# అఖిల పక్ష నాయకులు..కక్షపూరిత చర్యలు మానుకోండి...



**- 254 సర్వే నెంబర్ లో 9.1 భూమి ఆక్రమించారని ఆరోపణలు అవాస్తవం.**

**- గత కాంగ్రెస్ హయాంలో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూమిలో నాటి ప్రభుత్వం ఉన్న సంభాని చంద్రశేఖర్ 2005 2006 సంవత్సరంలో మాకు అసైన్మెంట్ పట్టా ఒక్క ఎకరం పట్టా ఇచ్చారు**

**- నేను ఆక్రమించినటువంటి భూమి ఏమీ లేదు.**

**- అపనిందల పాలు చేస్తే పరువు నష్టం దావా వేస్తా.**

**- మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్**

నిజం చెబుతాం న్యూస్ అక్టోబర్ 2 తిరుమలాయపాలెం,,తనపై గత కొద్ది రోజులుగా వస్తున్న భూకబ్జా ఆరోపణలపై మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ తాజాగా స్పందించారు. భూకబ్జాలతో తనకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు తాను భూకబ్జాకు పాల్పడినట్లు వస్తున్న ఆరోపణలు అవాస్తవమని ప్రభుత్వం కేటాయించిన ఎకరం భూమిలో మాత్రమే సేద్యం చేసుకుంటున్నానని కావాలని అఖిలపక్షం నాయకులు ప్రభుత్వ భూమి 9.1ఎకరాల భూమిని ఆక్రమించానని నాపై కావాలని బురద జల్లుతున్నారని తిరుమలాయపాలెం గ్రామంలోని అతని వ్యవసాయ భూమిలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన అన్నార. గత కాంగ్రెస్ హయాంలో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూమిలో నాటి ప్రభుత్వం ఉన్న సంభాని చంద్రశేఖర్ 2005 – 2006సంవత్సరంలో మాకు అసైన్మెంట్ పట్టా ఒక్క ఎకరం ఇచ్చారు ఆనాడు కేటాయించిన భూమిలో భాగంగా ఒక ఎకరం వ్యవసాయం సేద్యం చేసుకుంటున్నానని ఆయన అన్నారు.నాకు కేటాయించిన భూమి కంటే ( పార్ట్ 1...లో 0:26 గుంటల భూమి,పార్ట్ 2 లో 0:14గుంటల భూమి మొత్తం 1:00)ఎక్కువ ఉన్నటైతే ప్రభుత్వం స్వాదినం చేసుకోవాలని, మిగిలిన 9.1ఎకరాలతో నాకు ఎటువంటి సంబంధం లేదని కొప్పుల అశోక్ మీడియా ద్వారా ప్రభుత్వానికి తెలియ చేశారు .గతంలోని రాజకీయ విభేదాలను మనసులో పెట్టుకొని మంత్రి పొంగులేటి అనుచరుడు కొప్పుల అశోక్ ప్రభుత్వ భూమి ఆక్రమించాడని కక్షపూరితంగా నిందలు వేస్తున్నారన్నారు.అఖిలపక్ష నాయకులమని చెప్పుకునే చాలామంది మందిపై భూకబ్జా ఆరోపణలు ఉన్నాయి కావాలని నా పరువుకు భంగం కలిగిస్తున్నారని కోర్టుకు వెళ్లి పరువు నష్టం దావ వేస్తానని ఆయన అన్నారు. దమ్ముంటే అఖిల పక్ష నాయకులు తిరుమలాయపాలెం గ్రామంలో ఆక్రమించబడిన భూములు వెలికి తీయాలని ఆయన అన్నారు.

# మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగించాలి





**-చల్ల రమేష్ రెడ్డి**

మహాదేవపూర్(భూపాలపల్లి) అక్టోబర్ 2 (నిజం చెపుతాం న్యూస్)బుధవారం సూరారం గ్రామంలో స్థానిక బస్టాండ్ (రావి చెట్ల) దగ్గర గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటిస్తూ వారి ఆశయాలను కొనసాగించాలని గ్రామశాఖ అధ్యక్షులు అన్నారు. గాంధీ జయంతిసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మడక ప్రతాపరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి మహేష్, కావేటి రాజేశం, చల్ల చిన్నన్న, రత్న రాజిరెడ్డి, భండం రమేష్, ములుకల్ల ఓదెలు, బస్వ కిష్టయ్య, సతీష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం సూరారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు జరుపుకొని, గ్రామసభ ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఉపాధి హామీ పనులు పై సమీక్ష చేయడమైనది. గతంలో చేసిన పనులు వాటి వివరాలు గ్రామ ప్రజలకు గ్రామ సభ ద్వారా తెలియపరచమైనది. మరియు ఈ వచ్చే సంవత్సరం 2025 – 26 సంవత్సరమునకు సంబంధించిన చేపట్టబోయే పనులు వాటి ప్రణాళికలు. వాటికి సంబంధించిన పనులు గుర్తింపులు గ్రామ ప్రజల ద్వారా సేకరించి ఆమోదించి తీర్మానాలు చేయడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అంజలి,కారోబార్ రాజమౌళి, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ బాల శ్రీను, ఆశ వర్కర్ శ్రీదేవి, సారక్క, అంగన్వాడీ టీచర్లు చంద్రకళ శాంత శోభారాణి మరియు ప్రభుత్వ ఉద్యోగులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- కుక్క కాటును నిర్లక్ష్యం చేయొద్దు**

**-డాక్టర్ రాజబాబు పశువైద్యాధికారి, మహాదేవపూర్.**

మహాదేవపూర్ (భూపాలపల్లి) అక్టోబర్ 02 (నిజం చెపుతాం న్యూస్)బుధవారం ముద్దుల పల్లి గ్రామంలో పిచ్చికుక్క కాటుకు గురైన గేదెలకు మరియు, ముందస్తుగా మిగిలిన గేదెలకు కలిపి సుమారు 220 గేదెలకు రేబిస్ నివారణ టీకాలు వేయడం జరిగినది. పశు వైద్యాధికారి మాట్లాడుతూ...కుక్కకాటుపై నిర్లక్ష్యం చేయవద్దని అప్రమత్తంగా ఉండాలని పాడి రైతులకు అవగాహన నిర్వహించారు. బుల్లెట్ అకారంలో ఉండే రాబ్డిడో అనే వైరస్ కుక్క కాటు ద్వారా ఈ వ్యాధి, గేదెలు మరియు ఆవులకు చేరుతుంది. వైద్య పరిభాషలో ర్యాబీస్‌గా పిలుస్తారు. కుక్కలో వైరస్, నాడుల ద్వారా నాడీ కేంద్రానికి చేరుతుంది. అక్కడ విస్తరించి మెదడులోని కణాలను ధ్వంసం చేస్తుంది. ఈ వైరస్ నాలుగు నుంచి ఆరు వారాల్లో ప్రభావం చూపడం మొదలవుతుంది. ఈ మధ్య కాలంలోనే కుక్క సోమరిగా తిరుగుతూ ఏం తినకుండా జ్వరంతో బాధపడుతూ విచిత్రంగా ప్రవర్తిస్తుంది. కుక్క మెదడు మీద వైరస్ ప్రభావం పెరగడంతో కోపంతో జంతువులు మరియు మనుషులపైనా దాడి చేస్తుంది. కుక్క కరిస్తేనే ప్రాణాంతకమని భావించవద్దు. గోళ్లతో గీరిన, రక్కిన పండ్లు గీసుకపోయిన, అంతకుముందే ఉన్న గాయాలపై నాకిన, తినే ఆహారంలో మూతి పెట్టినా, తాగే నీటిలో చొంగ కార్చినా ర్యాబీస్ వ్యాధి రావడానికి మార్గాలుగా భావించాలని రైతులకు సూచించడం జరిగినది. కుక్క కరువగానే, వైరస్ నరాల ద్వారా గంటకు మూడు మిల్లీమీటర్ల వేగంతో ప్రయాణించి మెదడుకు చేరి వ్యాధిని కలిగిస్తుంది. వ్యాధి లక్షణాలు తొమ్మిది రోజుల నుంచి కొన్ని నెలల్లోపు కూడా బయటపడవచ్చు. సాధారణంగా నాలుగు నుంచి 8 వారాల్లో బయట పడుతాయి. మెడపై కరిస్తే వారం రోజుల్లో, ముఖం మీద కరిస్తే 30 రోజుల్లో, చేతులమీద కరిస్తే 40–60 రోజుల్లో వ్యాధి లక్షణాలు బయటపడుతాయి. కేవలం గీసుకపోయి గాయమైతే కొంత అలస్యంగా లక్షణాలు బయటపడుతాయి.